విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు
అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై
పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే
సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
తెలుగు దినపత్రిక
RNI / APTEL/2015/64956

టీవీ రిపోర్టర్లు
కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో
సంచలనం సృష్టిస్తున్న
విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో
గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే
సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 15-04-2025 | సంపుటి : 11 | సంచిక : 86 | పేజీలు : 8 | వెల : రూ 3-00


కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## ఏపీలో సుపరిపాలన అందిస్తాం



గుంటూరు: చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. గత వైసీపీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు.గత ఐదేళ్లు వైసీపీ పాలనలో భయానక పరిస్థితులు ఉన్నాయని సీఎం చంద్రబాబు ఆరోపించారు. గత ఎన్నికల్లో 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. నష్టపోయిన ఏపీని పునర్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఏపీలో సుపరిపాలన అందిస్తున్నాం.. పేదలకు అండగా నిలిచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లాలోని పొన్నెకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.అందరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 2019-24 మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలని సూచించారు. అప్పుడే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు.మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు.రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. అందుకే పీ4 కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు.చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మన దేశంలో మౌలిక వసతులు చాలా వచ్చాయన్నారు. అందుకే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చామని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పని చేస్తున్నామని అన్నారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: సీఎం చంద్రబాబు



అమరావతి: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా… ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.


## రైతులకు బిగ్ అలర్ట్.. ఏపీలో వానలు.. వరుసగా మూడు రోజులు



అమరావతి, ఏప్రిల్ 14: తెలుగు రాష్ట్రాల్లో ( అకాల వర్షాలు రైతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణంలో మార్పులు వెనువెంటనే చోటు చేసుకుంటున్నాయి. అప్పుడే ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. ఉన్నట్టుండి వర్షాలు పడుతున్నాయి. దీంతో వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియక ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇప్పుడు తాజాగా వర్షాలపై అమరావతి వాతావరణ కేంద్రం లేటెస్ట్ అప్డేట్ ఇచ్చేసింది. వచ్చే మూడు రోజుల పాటు ఏపీలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు (ఖీజీతిని ంశ్రీవతీబబి) పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించారు. కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడనుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని అమరావతి వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.పశ్చిమ రాజస్థాన్ నుంచి తూర్పు రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది.

## వక్ఫ్ నిబంధనలను స్వార్థం కోసం కాంగ్రెస్ మార్చేసింది: మోదీ

హిసార్: వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేమ ఉంటే పార్టీ అధ్యక్షుడి పదవి ము స్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు.



ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు.వక్ఫ్ ప్రాపర్టీగా లక్షలాది హెకార్టులు ఉన్నాయని మోదీ చెప్పారు. "వక్ఫ్ ఆస్తులను నిజాయితీగా ఉపయోగిస్తే ముస్లిం యువత బతకుతెరువు కోసం సైకిల్ పంక్చర్లు వేసుకోవాల్సి అవసరం లేదు. ఈ ఆస్తుల వల్ల కొందరు ల్యాండ్ మాఫియా మాత్రమే లబ్ధి పొందుతున్నారు. ఈ మాఫియా దళితులు, వెనుకబడిన వర్గాలు, వితంతువుల భూములు లూటీ చేస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పుల తర్వాత పేదల భూముల లూటీలు ఆగిపోతాయి. కొత్త వక్ఫ్ చట్టంతో గిరిజనులకు చెందిన భూముల జోలికి వక్ఫ్ బోర్డు వెళ్లలేదు. పేద ముస్లింలు, పస్మాండ ముస్లింలు తమ హక్కులను పొందగలుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం" అని మోదీ అన్నారు.హర్యానాలోని హిస్సార్ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి సోమవారంనాడు ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధి జర్నీలో ఈ విమానశ్రయం ఒక మైలురాయి కానుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. డాక్టర్ బీఆర్ అబేంద్కర్ జయంత్యుత్సవాన్ని స్మరించుకుంటూ, అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలు బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఆశయాలకు అనుగుణంగా ఉంటున్నాయని అన్నారు. వాడుకుంటోందని విమర్శించారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారం నిలబెట్టుకునేందుకు రాజ్యాంగానికి పాతర వేసిందని, రాజ్యాంగం సెక్యులర్ సివిల్ కోడ్ గురించి చెబితే కాంగ్రెస్ దానిని ఎప్పుడూ అమలు చేసిందే లేదని అన్నారు.

## రాజ్యాంగం నిలబడిందంటే అంబేద్కర్ గొప్పదనమే: కిషన్ రెడ్డి

హైదరాబాద్: అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి బైకు ర్యాలీ నిర్వహించింది. బైకు ర్యాలీలో బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ పేరిట రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హత్య చేసిందని ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచేలా రాహుల్ గాంధీ వ్యవహరించారని మండిపడ్డారు.



ఒడిదుడుకులు ఎదుర్కొన్నా రాజ్యాంగం నిలబడిందంటే అంబేద్కర్ గొప్పదనమేనని కిషన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ నెట్ వర్క్ పేరుతో 5 ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత ప్రధాని మోదీదే అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మరోసారి ఏపీ క్యాబినెట్ భేటీ.. ఈసారి చర్చించే అంశాలివే..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు రేపు జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు.

## బాబాసాహెబ్‌కు అప్పుడూ ఇప్పుడూ కూడా వాళ్లే శత్రువులు: ఖర్గే

న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేస్తోందని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ పార్టీ వ్యతిరేకమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టారు. మోదీ ప్రభుత్వంలో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితమని, ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం వారికి లేదని అన్నారు. అప్పుడూ, ఇప్పుడూ కూడా బాబాసాహెబ్‌కు బీజేపీ, ఆర్ఎస్ఎస్ శత్రువులని ప్రతి విమర్శలు గుప్పించారు. సోమవారంనాడిక్కడ మీడియాతో ఖర్గే మాట్లాడుతూ,




బాబాసాహెబ్ బౌద్ధమతం తీసుకున్నప్పుడు హిందూ సంస్థల నుంచి ఆయనకు తీవ్ర ప్రతిఘటన ఎదురైందని చెప్పారు."ఈ వ్యక్తులే గతంలోనూ ఇప్పుడూ బాబాసాహెబ్ శత్రువులు. ఆయన బతికున్నప్పుడు కూడా ఏరోజు ఆయనను సపోర్ట్ చేయలేదు. ఆయన బౌద్ధమతం తీసుకున్నప్పుడు ఈ వ్యక్తులు ఏమన్నారో మీకు తెలుసా? ఆయన అస్పృశ్యులైన మహర్ కమ్యూనిటీకి చెందిన వారుగా మాట్లాడారు. బుద్ధుడు కూడా అస్పృశ్యుడైనట్టు చెప్పారు.

# సంపాదకీయం

మంగళవారం 15-04-2025

## ముర్షిదాబాద్‌లో ఏం జరుగుతోంది

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. సెంట్రల్ బెంగాల్ జిల్లా అయిన ముర్షిదాబాద్‌లో పరిస్థితులు అదుపు తప్పాయి. ఈ హింసాత్మక ఘటనలో ముగ్గురు మరణించారు.మరణించిన వారిని ఎజాజ్ అహ్మద్ (17), హర్‌గోవింద్ దాస్ (65), చందన్ దాన్(35)గా గుర్తించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.హర్‌గోవింద్, చందన్‌లు తండ్రికొడుకులని.. వీరు మేకల వ్యాపారం చేస్తూ చాలీచాలని సంపాదనతో జీవిస్తున్నారని పొరుగింటి వారు చెప్పారు.ఈ హింసాత్మక ఘర్షణల్లో పలువురికి గాయాలయ్యాయి. ఇప్పటి వరకు 150 మందిని పైగా అరెస్ట్ చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి చెప్పినట్లు వార్తా సంస్థ పీటీఐ రిపోర్టు చేసింది.ప్రజలు శాంతియుతంగా ఉండాలంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. "రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపించవద్దు" అని తన ఎక్స్ హ్యాండిల్‌లో అభ్యర్థించారు.ఈ హింసాత్మక ఘర్షణల తర్వాత, రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు మతాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆరోపించింది.సుమారు 26 వేల మంది స్కూల్ టీచర్లు తమ ఉద్యోగాలను పోగొట్టుకున్న విషయం నుంచి ప్రజల దృష్టి మళ్లించి, ఓటు బ్యాంకును పొందేందుకు టీఎంసీనే ఈ హింసను ప్రేరేపిస్తుందని ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యారోపణ చేసింది.బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు.రాష్ట్రానికి తక్షణమే కేంద్ర భద్రత బలగాలను పంపించాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది.జిల్లాకు కేంద్ర భద్రతా బలగాలను పంపించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.బెంగాల్ ఉన్నతాధికారులతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి మాట్లాడినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ రిపోర్టు చేసింది. అవసరమైన సాయమంతా అందిస్తామని హోం శాఖ కార్యదర్శి తెలిపినట్లు పేర్కొంది.ముర్షిదాబాద్‌లోనే 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు హోం శాఖ కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు అదనంగా బలగాలను అక్కడకు పంపించినట్లు తెలిపారు.వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి.ఉత్తర బెంగాల్‌ను దక్షిణ బెంగాల్‌తో అనుసంధానించే జాతీయ రహదారి 12పై ఉన్న సజూర్ మోర్ ప్రాంతంలో, ధులియాన్ మున్సిపాలిటీకి చెందిన జఫ్రాబాద్ పట్టణంలో నెలకొన్న హింసాత్మక ఘర్షణల్లో ముగ్గురు చనిపోయారు.ఈ రెండు ప్రాంతాలు బంగ్లాదేశ్ సరిహద్దులో ముర్షిదాబాద్ జంగీపూర్ సబ్‌డివిజన్‌లో ఉన్నాయి."17 ఏళ్ల ఎజాజ్ అహ్మద్‌కు సజూర్ మోర్‌లో బుల్లెట్ తగిలింది. వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. అహ్మద్ చనిపోయారు." అని బెంగాలీ వార్తా పత్రికకు ముర్షిదాబాద్‌కు చెందిన ఒక సీనియర్ జర్నలిస్ట్ చెప్పారు."శనివారం ఉదయం జఫ్రాబాద్‌లో తండ్రి, కొడుకు మృతదేహాలను గుర్తించారు. వారి శరీరాలపై గాయాల గుర్తులు ఉన్నాయి. ఈ గుర్తులు బట్టి వారు హత్యకు గురైనట్లు తెలుస్తోంది" అని తెలిపారు.అహ్మద్‌ను ఎవరు చంపారో ఇప్పటి వరకు పోలీసులు ధ్రువీకరించలేదు. దాస్ కుటుంబ సభ్యుల మరణంపైనా రకరకాల కథనాలు వస్తున్నాయి.స్వీట్ల తయారీదారు హేమంత్ దాస్ దిఘ్రీలో ఉంటుంటారు. ఇది జఫ్రాబాద్‌కు పక్కనే ఉంటుంది. తాను హర్‌గోవింద్ దాస్ ఇంటికి వెళ్లినట్లు హేమంత్ దాస్ చెప్పారు.తండ్రీకొడుకులను ఎందుకు హత్య చేశారో తెలియడం లేదని హేమంత్ దాస్ ఫోన్‌లో ఒక జర్నలిస్టుతో చెప్పారు." వారిది (దాస్ కుటుంబం) మేకల వ్యాపారం చేసే చిన్న కుటుంబం. ఎందుకు వారిని లక్ష్యంగా చేసుకున్నారో నాకు తెలియడం లేదు" అని హేమంత్ దాస్ అన్నారు.తొలుత రాళ్లు రువ్వారు. ఆ తర్వాత వారి ఇంటిపై కొందరు వ్యక్తులతో ఉన్న గుంపు దాడి చేసింది. వారిని దోచుకునేందుకు ప్రయత్నించింది. దాస్ కుటుంబం ప్రతిఘటించినప్పుడు, ఆ గుంపు వారిని కొట్టి చంపేసింది" అని హేమంత్ దాస్ చెప్పారు.రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో తండ్రి, కొడుకు చనిపోయారని మరో స్థానిక జర్నలిస్ట చెబుతున్నారు.ప్రార్థనల తర్వాత నిరసనలు పెద్దఎత్తున జరిగినప్పటికీ ప్రశాంతంగా సాగాయి. జాతీయ రహదారి వైపు దాక్ బంగ్లా మోర్ వైపుగా యాంటీ-వక్ఫ్ ర్యాలీలు కొనసాగాయి. హిందువులు ఎక్కువగా ఉండే ఘోస్ పారాను దాటుతున్నప్పుడు ర్యాలీల్లో ఒకదానిలో చిన్నపాటి గొడవ జరిగింది.మొదట రాళ్లను అవతలి వర్గమే రువ్విందంటూ రెండు వర్గాలూ పరస్పరం ఆరోపించుకున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న నిరసనకారులకు ఈ విషయం తెలియగానే, అల్లర్లు జరిగాయి. దుకాణాలను ధ్వంసం చేశారు." అని ఆయన చెప్పారు.ఘర్షణలలో చాలా వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఆస్తుల ధ్వంసమయ్యాయి. రతన్‌పూర్‌లోని ఆలయం, శివమందిర్ ప్రాంతంలోని మసీదును లక్ష్యంగా చేసుకుని ఈ అల్లర్లు జరిగాయి.జఫ్రాబాద్‌లో ఘర్షణలు నెలకొనడం దురదృష్టకరం. ఎందుకంటే, హిందువులు, ముస్లింలు ఇక్కడ ఎప్పుడూ శాంతియుతంగా జీవిస్తుంటారు. ఈ ఘర్షణల నుంచి ఆలయాన్ని రక్షించేందుకు రతన్‌పూర్‌లో శాంతి సమావేశాన్ని రెండు వర్గాలు ప్రతినిధులు నిర్వహించారు" అని ఒక టీచర్ తెలిపారు.2011 జనగణన ప్రకారం, ముర్షిదాబాద్‌లో 66 శాతానికి పైగా ముస్లిం జనాభా. తాజాగా జరిగిన అన్ని ఎన్నికల్లో దాదాపు ప్రతి సీటును తృణమూల్ కాంగ్రెస్ చేజిక్కించుకుంది.ముర్షిదాబాద్‌లో ఉన్న ముగ్గురు ఎంపీలు కూడా అధికార పార్టీకి చెందినవారే. రాష్ట్ర అసెంబ్లీలో ముర్షిదాబాద్ నుంచి 22 సభ్యులు ఉండగా అందులో 20 మంది టీఎంసీకి చెందినవారే.

# రాణా దొరికాడు..మరి హెడ్లీ ఎక్కడ

ముంబై, ఏప్రిల్ 14, 2008 ముంబై ఉగ్రవాద దాడులలో కీలక కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించిన నేపథ్యంలో.. మరొక ప్రధాన కుట్రదారుడు డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకువస్తారనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతోంది. అయితే అతడిని భారతదేశానికి తీసుకురావడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.ముంబై దాడులకు ముందు.. ఆ కుట్రలో కీలక పాత్ర పోషించిన డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబైలో రిక్కీ నిర్వహించాడు.రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించేంది. కానీ హెడ్లీని అప్పగించడానికి అమెరికా సిద్ధంగా లేదని తెలుస్తోంది. దీనికి చట్టపరమైన, దౌత్య, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని గూఢచారి వర్గాలు వెల్లడించాయి. 2010లోనే హెడ్లీ తనను భారత్, పాకిస్తాన్, డెన్మార్క్ దేశాలకు అప్పగించకూడదని అమెరికా అధికారులతో ఒప్పందం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇది చట్టబద్ధమైన ఒప్పందమని.. రాణా వంటి కుట్రదారులకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చినందుకు బదులుగా అతనికి మరణశిక్ష నుంచి తప్పించుకున్నాడని ఆ వర్గాలు వివరించాయి. ముంబై దాడులలో తన పాత్ర, లష్కర్-ఎ-తోయిబా, పాకిస్తాన్ మోఎతో సంబంధాల గురించి అతను అంగీకరించిన నేపథ్యంలో.. అమెరికా గూఢచారి సంస్థలకు అతను కీలకంగా మారాడుహెడ్లీని భారతదేశానికి అప్పగించడం వల్ల తమ దేశ గూఢచార కార్యకలాపాలు, ప్రస్తుత విచారణలకు అడ్డంకులు ఏర్పడతాయని అమెరికా భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్‌బిఐ వంటి అమెరికన్ గూఢచారి సంస్థలతో అతనికి సంబంధాలు ఉన్నాయి. అతను గతంలో వాటికి రహస్య సమాచారం చేరవేస్తూ సీక్రెట్ ఇన్‌ఫార్మర్ గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబై దాడి సమాచారం ముందుగానే అమెరికా గూఢచారి సంస్థల దృష్టికి వచ్చిందని, కానీ దానిని నివారించడానికి అమెరికా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీక్ అయిన డాక్యుమెంట్ల ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హెడ్లీని అప్పగించడం వల్ల అమెరికా సమాచార సేకరణ పద్ధతులు, ఉగ్రవాది-ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బహిర్గతం కావచ్చని పేర్కొన్నారు. ముందస్తు ఒప్పందం ప్రకారం అతనికి మరణశిక్ష విధించకూడదు. కానీ అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠిన వైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని గూఢచారి వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకులుగా మారాయి.ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న సమయంలో అతనికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబై ఉగ్రదాడికి ముందు పాకిస్తానీ-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీతో రాణా సంబంధం కలిగి ఉండేవాడని భారత విచారణ ఏజెన్సీ అయిన ఎన్ఐఏ తెలిపింది. 26/11 దాడికి ముందు 8 సార్లు హెడ్లీ భారతదేశానికి వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబర్ 14న హెడ్లీ మొదటిసారి భారతదేశానికి వచ్చి రిక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారతదేశానికి వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, మరొకసారి 66 సార్లు.. ఇలా అనేకసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహాయం చేశాడో ఎన్ఐఏ డాక్యుమెంట్లు స్పష్టంగా వివరించాయి.26/11 ముంబై దాడుల ప్రధాన కుట్రదారుడు తహవుర్ రాణాను భారత జైలులో వీఐపీ ట్రీట్మెంట్ ఇస్తూ.. బిర్యానీలు పెట్టి పోషించకూడదని, అతడిని ఉరితీయాలని దేశ ప్రజలు సోషల్ మీడియా వేదికల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.వారిలో 2008లో ముంబై ఉగ్రవాద దాడుల నుండి అనేక మంది ప్రాణాలను కాపాడిన స్థానిక టీ విక్రేత 'చోటు చాయ్ వాలా' అలియాస్ మహ్మద్ తౌఫిక్ కూడా ఉన్నారు. ఉగ్రవాదులను అంతం చేయాలంటే దేశంలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవ్వుర్ రాణాకు ప్రత్యేక సెల్ లేదా, బిర్యానీ, ఇతర సౌకర్యాలు అందించాల్సిన అవసరం లేదన్నారు.

# దేశవ్యాప్తంగా హై అలెర్ట్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14, దేశంలో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇప్పటికే వక్ఫ్ చట్టానికి నిరసనగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు హింసాత్మక నిరసనలు చేస్తుండగా.. మరోవైపు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా తీరప్రాంతాల నగరాలు అప్రమత్తంగా ఉండాలని, అక్కడ గస్తీ చర్యలు ముమ్మరం చేయాలని సూచించింది.2008లో ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిలో ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ప్రవేశించి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆ దాడిలో ప్రధాన సూత్రధారి, కరుడుగట్టిన ఉగ్రవాది అయిన లష్కరే ఉగ్రవాది తహవూర్ రాణాని ఇటీవలే అమెరికా నుంచి భారత ప్రభుత్వం ఇండియాకు తీసుకువచ్చింది. అతడిని ఎన్ఐఏ అధికారులు ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలో మరోసారి దాడులకు తెగబడవచ్చని నిఘా సంస్థలు కేంద్ర హోంశాఖకు నివేదిక సమర్పించాయి. దాంతో హోంశాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.అయితే ఆ ఉగ్రవాదులలో కొంతమంది సరిహద్దుల దాటి భారతభూభాగంలో ప్రవేశించగా.. మరికొందరు సముద్ర మార్గాన దేశంలోకి చొరబడే అవకాశముందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఉగ్రదాడులు డ్రోన్లు, ఐఈడీ బాంబుల లాంటి భారీ పేలుడు చేసే పదార్థాల వాడకంతో జరగవచ్చని, సముద్ర తీర ప్రాంతాల్లో మరింత నిఘా అవసరమని సూచనలు ఇచ్చింది. అంతేకాకుండా, రైల్వే వ్యవస్థపై కూడా ఉగ్రదాడుల ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. నిఘా సంస్థలు ప్రత్యేకంగా రైల్వే శాఖను కూడా హెచ్చరించాయి.వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి.రెండు రోజులుగా పెద్ద ఎత్తున జరిగిన ఆందోళనల నేపథ్యంలో ముగ్గురు ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మరణించగా, శనివారం జరిగిన కాల్పుల్లో మరొకరు మృతిచెందినట్టు సమాచారం. మరణించిన ఇద్దరిలో తండ్రి కొడుకులు ఉన్నారని సమాచారం. ఈ విషయాన్ని లా అండ్ ఆర్డర్ శాఖకు చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ జావేద్ షమీమ్ వెల్లడించారు. ముస్లింలు అధికంగా నివసించే ముర్షిదాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 118 మందిని అరెస్ట్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.వక్ఫ్ చట్ట వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మక రూపం తీసుకున్న నేపథ్యంలో.. కోల్‌కతా హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనాకారులను కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని, కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు నమోదైన జంగీపూర్ ప్రాంతంలో కేంద్ర బలగాలను తక్షణం దింపాలని స్పష్టంగా పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. వక్ఫ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టంగా తెలియజేశారు. "ప్రజలకు నా విజ్ఞప్తి ? రాష్ట్రంలోని అన్ని మతాలవారూ శాంతి పాటించండి. ఎవరూ ఉద్రిక్త పరిస్థితులను సృష్టించకండి. రాష్ట్రంలో ఏవైనా హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటే, ఆ ప్రభావం చివరకు ప్రజలపైనే ఉంటుంది. హింస ఏ వర్గానికి, మతానికి, కులానికీ మేలు చేయదు. ప్రతీ మనిషి జీవితం అమూల్యం, దాన్ని గౌరవించాలి" అని ఆమె వ్యాఖ్యానించారు

# పన్నీర్ సెల్వం కొత్త పార్టీ...

చెన్నై, ఏప్రిల్ 14,అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. పన్నీర్ సెల్వం రెండు సార్లు తమిళనాడు సీఎంగా పనిచేశారు. 2001లో అక్రమాస్తుల కేసులో జయలలిత అరెస్టయిన సందర్భంగా అనూహ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 2016లో జయలలిత ఆస్పత్రిలో ఉండగా మరోసారి సీఎంగా పనిచేశారు ఓపిఎస్. జయలలిత మరణం తర్వాత అనూహ్యంగా సీఎం పదవిని దక్కించుకున్నారు పళనీస్వామి. అప్పటి నుంచి అన్నాడీఎంకేలో.. ఓపిఎస్ వర్సెస్ ఈపిఎస్‌గా నడిచింది. పార్టీనీ దక్కించుకునేందుకు పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జయలలిత మరణం తర్వాత డీఎంకే విజయంతో.. అన్నాడీఎంకే కాస్త ఆదరణ తగ్గింది. ఇదే సమయంలో పార్టీపై పట్టుసాధించి ంఏఆటఐ చీఫ్‌గా కొనసాగుతున్నారు పళనీస్వామి. ఇద్దరి మధ్య గొడవల కారణంగా.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పన్నీర్ సెల్వంను బహిష్కరించారు పళనీ. దాంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు.తమిళనాడులో రెండు బలమైన సామాజిక వర్గాలున్నాయి. దేవర్, గౌండర్ సామాజిక వర్గాలే ఏఐడీఎంకే ఓటు బ్యాంక్‌గా ఉన్నా?యి. దేవర్ సామాజిక వర్గానికి చెందిన నేత పన్నీర్ సెల్వం. దీంతో.. ఆయనకు ఏఐడీఎంకేలో అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది. గౌండర్ సామాజిక వర్గానికి చెందిన నేత పళనీస్వామి. ఓపీఎస్ బహిష్కరణతో.. దేవర్ సామాజిక వర్గం ఏఐడీఎంకేకు దూరమైందనే వాదన ఉంది. బహిష్కరణ తర్వాత.. తిరిగి అన్నాడీఎంకేలోకి రావాలని ప్రయత్నించారు పన్నీర్ సెల్వం. కానీ.. పళనీ, ఓపీఎస్ ప్రయత్నాలను తిప్పికొట్టారు. ఇటీవల అన్నాడీఎంకే నుంచి బీజేపీలో చేరిన దేవర్ సామాజికవర్గానికి చెందిన నైనార్ నాగేంద్రన్.. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తమిళనాడులో బీజేపీ-ఏఐడీఎంకే కలిసి పోటీ చేయాలని నిర్ణయించడం, పళనీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడం వేగంగా జరిగిపోయాయి.భారతీయ జనత పార్టీతో పొత్తు కారణంగా.. దేవర్ వర్గాన్ని అన్నాడీఎంకేకు దగ్గర చేసుకునేందుకు నైనార్ నాగేంద్రన్ రూపంలో మంచి అవకాశం లభించింది. ఓపిఎస్ రీ ఎంట్రీ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఈపిఎస్.. లెక్క సరిపోతుందని చెప్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పన్నీర్ సెల్వంకు అపాయింట్మెంట్ దక్కింది. పళనీ ఒత్తిడితో చివరి నిమిషంలో మోదీ అపాయింట్మెంట్ రద్దయింది.దీంతో ఓపిఎస్ ముందు రెండే ఆప్షన్లు ఉన్నాయి. ఒకటి బీజేపీలో చేరడం, రెండు సొంతంగా పార్టీ ఏర్పాటు చేయడం. బీజేపీతో ఏఐడీఎంకే పొత్తుతో.. కాషాయ పార్టీలో పన్నీర్ చేరేందుకు పళనీ అడ్డుగా ఉన్నారు. ప్రధాని అపాయింట్‌మెంట్‌నే రద్దు చేయించిన పళనీ.. పన్నీర్‌ను బీజేపీలో చేర్చుకుంటే.. పొత్తు నుంచి బయటకు వస్తామని హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీ కూడా ఓపీఎస్‌ను లైట్ తీసుకుంటోంది.ఇక చివరి ఆప్షన్‌గా సొంత పార్టీ ఏర్పాటు చేయాలని పన్నీర్ సెల్వం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఢిల్లీలో పార్టీ రిజిస్ట్రేషన్ పనుల్లో ఓపిఎస్ తరపు నాయకులు బిజీగా ఉన్నారు. ఇప్పటికే విజయ్ పార్టీతో ఈసారి ఎలక్షన్స్‌లో తమిళనాట ట్రై యాంగిల్ ఫైట్ ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు ఓపీఎస్ కూడా పార్టీ పెడితే.. ఓట్లు భారీగా చీలే అవకాశం ఉంది. పన్నీర్ వర్సెస్ పళనీగా తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి..!

# వారి జాడ కష్టమేనా

మహబూబ్ నగర్, ఏప్రిల్ 14, శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగిన యాభై రోజులు దాటుతున్నప్పటికీ ఇంకా మృతదేహాల ఆచూకీ లభించలేదు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎవరు ఏమీ చేయలేని పరిస్థితి. దేశంలో పేరుగాంచిన సంస్థలు రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్నా ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. ఆరుగురి ఆచూకీ కోసం ఇంకా వెదుకులాట కొనసాగుతూనే ఉంది. పన్నెండు బృందాలు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ ముందడగుపడటం లేదు. దీంతో లోపల చిక్కుకుపోయిన కార్మికుల కుటుంబాలు మాత్రం తమ వారి మృతదేహాలయినా దొరుకుతాయా? లేదా? అన్న అనుమానం వారిలో బయలుదేరి ఆందోళన వ్యక్తమవుతుంది.ఫిబ్రవరి 22వ తేదీన శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగింది. అందులో ఎనిమిది మంది చిక్కుకోగా అందులో రెండు మృతదేహాలను మాత్రమే ఇప్పటి వరకూ బయటకు తీసుకురాగలిగారు. 42 మంది ప్రాణాలతో బయటపడినా లోపల ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మార్చి 9వ తేదీన ఇంజినీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. మార్చి 25న మరో ఇంజినీర్ మనో జ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తేగలిగారు. మిగిలిన ఆరు మృతదేహాలు మాత్రం చిక్కడం లేదు. సహాయక బృందాలు మొత్తం మూడు షిఫ్ట్ లలో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికి కూడా సహాయక చర్యలు పూర్తి కాకపోవడంపై కార్మికుల బంధువులు పెదవి విరుస్తున్నారు.అయితే టీబీఎం మిషన్ శకలాల తరలింపు దాదాపు పూర్తి కావచ్చిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 173 మీటర్ల వరకూ శిధిలాలను తొలగించామని, మిగిలిన ఎనభ మీటర్ల దూరంలోనే మృతదేహాలు ఉండవచ్చని సహాయక బృందాలు చెబుతున్నాయి. అక్కడకు వెళ్లాలంటే టన్నెల్ పైభాగం నుంచి నీటి ఊట వస్తుండటంతో చర్యలకు ఆటంకంగా మారింది. డీ1 , డీ2 పాయింట్లుగా గుర్తించిన సహాయక బృందాలు ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మట్టి, రాళ్లతో పాటు నీరు ఉబికి వస్తుండటంతో ప్రమాదకరంగా ఉన్న పరిస్థితుల మధ్య తవ్వకాలు జరపాలంటే కష్టంగా మారిందన్నది అధికారుల అభిప్రాయం. మిగిలిన ఆరుగురి మృతదేహాల కోసం గత కొద్దిరోజులుగా అన్వేషణ కొనసగుతుంది. పన్నెండు సంస్థలకు చెందిన రెస్క్యూ సిబ్బంది మూడు షిఫ్ట్ లలో నిరంతరం పనిచేస్తున్నారు. వీరికి జిల్లా యంత్రాంగంతో పాటు సిబ్బంది కూడా సహకరిస్తున్నారు. ఎలాగైనా మృతదేహాలను వెలికి తీసి బంధువులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. టన్నెల్ లో ఉన్న ప్రమాదకరమైన పరిస్థితులతో పాటు వివిధ రకాల ఆటంకాలు ఎదురవుతుండటంతో అడ్డంకిగా మారుతుందని సహాయక బృందాలు చెబుతున్నాయి. అనేక సమస్యలు నిత్యం ఎదురవుతున్నప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో సహాయక బృందాలు మృతదేహాల వెలికితీతనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాయి.ప్రభుత్వం ఈ ఆపరేషన్ కోసం ప్రత్యేక అధికారిగా శివశంకర్ ను నియమించింది. ఒకవైపు సహాయక బృందాలను సమన్వయం చేసుకుంటూ మరొక వైపు ప్రభుత్వంతో నిత్యం చర్చలు జరుపుతూ తగిన సూచనలు చేస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. అయితే గత మూడు రోజుల నుంచి సహాయక చర్యల్లో వేగం పెరిగినట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ తెలిపారు. ఎంత ఖర్చయినా సరే మృతదేహాలు లభ్యమయ్యేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని తెలిపారు. బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మృతదేహాలను త్వరలోనే వారికి అప్పగించేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

# గచ్చిబౌలి వివాదంలో ఆ ఎంపీ ఎవరు..

హైదరాబాద్, ఏప్రిల్ 14,తెలంగాణలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రస్తుతం ఎఉఎఎఅ ఆధీనంలో ఉన్నట్టుగా చెబుతున్న 400 ఎకరాల భూమిని గ్యారంటీగా పెట్టి ఎఅఎఅఎ బ్యాంక్ నుంచి ప్రభుత్వం గతేడాది 10వేల కోట్ల రుణం తీసుకుంది. అయితే 30 వేల కోట్లకు పైగా విలువ చేసే ఈ భూములను సెక్యూరిటీగా పెట్టి కేవలం 10వేల కోట్ల రుణం తీసుకోవడంపై ప్రభుత్వం పునరాలోచనలో పడిందట.వీటి వేలం ద్వారా దాదాపు 30 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశముండటంతో అభివృద్ధి పనులు ప్రారంభించింది. ఇక్కడే మ్యాటర్ సీరియస్ టర్న్ తీసుకుంది.. భూయాజమాన్య హక్కుల విషయంలో ఊఅజకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య వివాదం చినికిచినికి గాలివానగా మారి సుప్రీంకోర్టు దాక వెళ్లింది.. ఇదో పెద్ద స్కామ్ అంటూ కేటీఆర్ పేల్చిన పొలిటికల్ ల్యాండ్‌మైన్ మరింత దుమారం రేపుతోంది. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఓ బీజేపీ ఎంపీకి ఈ భూముల వ్యవహారంతో సంబంధం ఉందనే కేటీఆర్ వ్యాఖ్యలతో కమలం పార్టీలో కలవరం మొదలైందని తెలుస్తోంది.మొత్తం 8 మంది ఎంపీలు ఉండగా, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. మిగిలిన ఆరుగురు ఎంపీల్లో ఎవరి ప్రమేయం ఇందులో ఉందనే డౌట్ బీజేపీలో డిబేట్ పాయింట్‌గా మారిందని తెలుస్తోంది.. ఆ ఆరుగురు ఎంపీలవైపు మిగతా రాజకీయపార్టీలతో పాటు సామాన్య జనం సైతం అనుమానంగా చూస్తున్నారట. 170 కోట్ల రూపాయల కమిషన్ కొట్టేసింది ఈయనంటే ఈయనంటు రాజకీయవర్గాల్లో పెద్ద చర్చే నడుస్తోందట..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలతో బీజేపీ ఎంపీలు తెగ ఇబ్బంది పడిపోతున్నారట. ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెప్పేస్తే బావుండేదని, సస్పెన్స్‌తో జనమంతా తమను అనుమానంగా చూస్తున్నారని వాపోతున్నారట బీజేపీ ఎంపీలు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందని సదరు ఎంపీలు మాట్లాడుకుంటున్నట్లు టాక్.. కేటీఆర్ ఆ ఎంపీ పేరు బైటపెట్టే వరకు నిందను అందరూ మోయాల్సిందేనా అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారంట.ఐతే ఈ సస్పెన్స్ కంటిన్యూ అవుతుందా? కేటీఆర్ ఆ ఎంపీ ఎవరో చెప్పేస్తారా? లేదంటే పొగబెట్టే రాజకీయంలో భాగంగా కేటీఆర్ ఆ కామెంట్స్ చేశారా అనేది తేలాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందేనేమో..

# విస్తరణకు బ్రేక్ ఇచ్చిన జానా లేఖ

నల్గొండ, ఏప్రిల్ 14, కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణ ఎప్పటికి జరుగుతుందో.. ఇప్పటికైతే క్లారిటీ లేదు. కానీ.. ఎప్పుడు కేబినెట్ విస్తరణ జరిగినా.. ఒక బెర్త్ మాత్రం తనకు పక్కా కావాలనే లెక్కల్లో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నల్గొండలోని మెజారిటీ ఎమ్మెల్యేల మాట కూడా ఇదే. మంత్రి పదవికి రాజగోపాల్ రెడ్డికి అన్ని విధాలా అర్హుడైన నాయకుడే అనేది వాళ్ల వాదన. కానీ.. పెద్దలు జానారెడ్డి మాత్రం.. ఒక్క లేఖతో మొత్తం లెక్కే మార్చేశారనే చర్చ జరుగుతోంది. అసలు.. జానారెడ్డి లేఖలో ఉన్న లెక్కేంటి? అది వర్కవుట్ అయితే.. రాజగోపాల్ రెడ్డి మినిస్టర్ బెర్త్‌కు.. ఎర్త్ తప్పదా?అన్నయ్య.. ఆల్రెడీ మినిస్టర్. ఆయన.. ఎమ్మెల్యే. అయినా సరే.. అన్న లెక్క అన్నదే. నా లెక్క నాదే. ఇదే.. మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లెక్క. అందుకోసమే.. మినిస్టర్ పోస్టు కోసం గట్టిగా అడిగేస్తున్నారు. మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదని.. కెపాసిటీని బట్టి వస్తుందని.. ఆ కెపాసిటీ తన దగ్గర కావాల్సినంత ఉందని చెబుతూ ఉంటారు. కానీ.. ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులెట్లా? అనేది కాంగ్రెస్‌లో జరుగుతున్న చర్చ. దీనికి కూడా దిమ్మతిరిగిపోయే ఎగ్జాంపుల్ ఒకటి చెప్పారు రాజగోపాల్ రెడ్డి.ఇండియన్ క్రికెట్ టీమ్‌లో ఒకప్పుడు యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ ఇద్దరూ ప్రాతినిధ్యం వహించలేదా? వాళ్లకు లేనిది.. ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులిస్తే తప్పా? అని కాస్త లాజికల్‌గానే అడిగారు. పైగా.. పదవి అనేది అలంకారం కాదని.. ఓ బాధ్యత అని.. ఆ బాధ్యతని గుర్తించి.. ప్రజలకు మంచి చేయాలని చెప్పారు. భువనగిరి ఎంపీ సీటు గెలిపిస్తే.. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చింది నిజమన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే కిరీటంగా కాదు.. బాధ్యతగా వ్యవహరిస్తానన్నారు. తనలాంటి వ్యక్తి.. మంత్రి పదవి ఇవ్వాలని పదే పదే అడుగుతుంటే బాధేస్తోందని.. మనసులో మాట బయటపెట్టేశారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో.. రాజకీయంగా కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఎంత పట్టు ఉందో వేరే చెప్పక్కర్లేదు. వాళ్లు ఫోకస్ పెడితే.. ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లు గెలిపించగలిగే సత్తా, స్థోమత ఉన్నోళ్లనే చర్చ ఎప్పట్నుంచో ఉంది. వాళ్ల స్టామినా ఏమిటో తెలుసు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ముందే మంత్రి పదవి కట్టబెట్టేసింది. ఇప్పుడు.. ఆయన తమ్ముడు రాజగోపాల్ రెడ్డి కూడా మినిస్టర్ రేసులో ఉన్నారు. ఇప్పటికే.. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రులుగా ఉన్నారు.రాజగోపాల్ రెడ్డి కూడా మినిస్టర్ పోస్టు ఆశిస్తున్నారు. ఇది.. ఎప్పట్నుంచో నడుస్తున్న వ్యవహారమే. కానీ.. ఇటీవలే.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి రాసిన ఓ లేఖ.. నల్గొండ రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నల్గొండ జిల్లా నేత అయి ఉండి.. రంగారెడ్డి జిల్లా నేతకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానానికి లేఖ రాశారు. ఇదే.. ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.పొలిటికల్‌గా జానారెడ్డి ఇప్పుడు యాక్టివ్‌గా లేరు. ఆయన ఇద్దరు కుమారులు.. యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చేశారు. ఒక కుమారుడు ఎమ్మెల్యేగానూ గెలిచారు. తన కుమారుల రాజకీయ భవిష్యత్‌ని దృష్టిలో ఉంచుకొనే.. జానారెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలివిగా చెక్ పెట్టారనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే.. కోమటిరెడ్డి బ్రదర్స్‌లో ఒకరికి మంత్రి పదవి ఉంది. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి కూడా మినిస్టర్ పదవి దక్కితే.. జిల్లాలో తన ఫ్యామిలీ రాజకీయంగా ఎదగడం కష్టమవుతుందనే ఆలోచనతోనే.. జానారెడ్డి ఇలా చేశారనే చర్చ జరుగుతోంది.లేకపోతే.. 30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి.. ఇప్పుడు రంగారెడ్డి జిల్లా నేతలకు మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎందుకొచ్చిందనేది.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే అడిగేస్తున్నారు. తన మంత్రి పదవి విషయంలో జానారెడ్డి లాంటివాళ్లు.. ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని చెప్పడంతో.. పెద్దాయన ఆ లేఖ ఎందుకు రాశారో ఇప్పుడిప్పుడే అందరికీ అర్థమవుతోంది.మరోవైపు.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి విషయంలో.. ఉమ్మడి నల్గొండ జిల్లా నేతల నుంచి మంచి మద్దతే ఉంది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గానీ, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గానీ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సపోర్ట్

రాజగోపాల్ రెడ్డికే ఉంది. వాళ్లంతా.. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం ఎక్కడ సంతకం చేయమన్నా చేస్తామంటున్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే.. పార్టీ, ప్రభుత్వం మరింత బలపడుతుందని భావిస్తున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారు. కానీ.. ఇప్పటికే ఈ విషయంలో జానారెడ్డి తన రాజకీయ చాణక్యం ప్రదర్శించేశారు. నల్గొండ జిల్లా నేతగా ఉండి కూడా.. రంగారెడ్డి జిల్లా నాయకుడికి ఓ మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి లేఖ రాసి హాట్ టాపిక్‌గా మారారు.ఇది జరిగిన తర్వాత.. పార్టీలో సీనియర్ నాయకుడిగా జానారెడ్డి.. అన్ని జిల్లాల నేతలకు న్యాయం జరగాలనే.. లేఖ రాశారని అంతా అనుకున్నారు. కానీ.. నల్గొండలో తన కుమారులు రాజకీయంగా బలపడాలనే లెక్కలతోనే.. మంత్రి పదవి రంగారెడ్డి జిల్లాకు ఇవ్వాలని లేఖ రాయడం వెనకున్న రాజకీయమేంటే.. అందరికీ ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. ఓ రకంగా.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మినిస్టర్ బెర్త్‌కు.. జానారెడ్డి ఒక్క లేఖతో ఎర్త్ పెట్టేశారనే చర్చ సాగుతోంది.

# రెవెన్యూ క్లారిటీ...ఆ భూమంతా సర్కారుదే

హైదరాబాద్, ఏప్రిల్ 14, కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలతోపాటు.. హెచ్‌సీయూకి కేటాయించిన భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు నియమించిన కమిటీకి నివేదిక ఇచ్చారు. ఇప్పటివరకూ ప్రభుత్వ రికార్డులలో హెచ్‌సీయూ పేరుతో పట్టాలేదని.. అవన్నీ ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉన్నాయంటూ నివేదికలో పేర్కొన్నారు. 50 ఏళ్ల కిందట అప్పటి ప్రభుత్వం వర్సిటీ ఏర్పాటుకు అడ్వాన్స్ పొజిషన్ పద్దతిలో 2 వేల 375 ఎకరాలు ఇచ్చిందని తెలిపారు.కంచ గచ్చిబౌలి భూముల అంశంపై ప్రభుత్వం, పలు సంఘాలు, రాజకీయ నేతలతో వేర్వేరుగా భేటీ అయిన కమిటీ సభ్యులు చివరగా రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రెవెన్యూ రికార్డుల పరంగా అన్ని వివరాలు సమర్పించాలని అడగడంతో? రెవెన్యూ అధికారులు నివేదిక సిద్ధం చేసి కమిటీకి అందజేశారు. ఊఅజకు కేటాయించిన భూముల్లో ప్రభుత్వ, ప్రజా అవసరాల కోసం అప్పుడప్పుడూ అవసరమైన మేరకు తీసుకున్నామని రెవెన్యూ అధికారులు నివేదికలో తెలిపారు. ఇలా తీసుకున్న ప్రతిసారీ వర్సిటీ పరిపాలనా విభాగం అధికారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు.క్రీడల అభివృద్ధి, ఇతర అవసరాలకు 2002, 2003 సంవత్సరాల్లో 534 ఎకరాలు ఊఅజ నుంచి తీసుకున్నామని రెవెన్యూ అధికారులు నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. ఇందులో ఎఓఉ అకాడమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు, ప్రస్తుత ుఔఉూకు 134 ఎకరాలు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. ఐఎంజీ సంస్థ ఒప్పందం ప్రకారం క్రీడల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో 2006లో 400 ఎకరాలను వెనక్కి తీసుకుంటూ అప్పటి ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసిందని నివేదికలో పేర్కొన్నారు. 534 ఎకరాలకు బదులుగా గోపన్‌పల్లిలో 397 ఎకరాలు ఊఅజకు తిరిగిచ్చామంటూ.. వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను నివేదికతో పాటు పొందుపరిచారు.తమకు కేటాయించిన 400 ఎకరాల భూములను తిరిగివ్వాలంటూ ఐఎంజీ భారత్ సంస్థ 2006లో వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. స్టే విధించిందని, అప్పటి నుంచి ఆ భూములను ఎవరూ పట్టించుకోకపోవడంతో చెట్లు, పొదలు పెరిగాయని అధికారులు నివేదికలో వెల్లడించారు. ఆ భూములు ప్రభుత్వానివేనని 2024 మార్చిలో హైకోర్టు, 2024 జూన్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాయని తెలిపారు.ఇదిలా ఉంటే.. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వివాదం పరిష్కార మార్గాలపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్‌రంజన్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెకర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు శనివారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు.సుప్రీంకోర్టుకు చీఫ్ సెక్రటరీ సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్, ఈ నెల 16న జరగనున్న విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున వినిపించాల్సిన వాదనలపై సీనియర్ న్యాయవాదులతో రెండు మూడు రోజుల పాటు సంప్రదింపులు జరుపనున్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు పనులన్నింటినీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి. దీనికి తోడు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక ఇవ్వాలని ఆదేశించిందిముగ్గురు సభ్యుల బృందం ఆభూముల్లో పర్యటించి, అక్కడి జీవ వైవిధ్యాన్ని, చెట్లు నరికివేసిన దృశ్యాలను, వన్యప్రాణుల సంచారాన్ని, పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని అధ్యయనం చేసింది. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో కమిటీ విడివిడిగా సమావేశమైంది. ఈ భూముల్లో ప్రభుత్వం చేపట్టిన పనులపై చీఫ్ సెక్రటరీ సహా వివిధ విభాగాల అధికారులతో రివ్యూ నిర్వహించారు. చెట్ల నరికివేతకు అవసరమైన అనుమతులు పొందిన విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 16న విచారణ జరిగే సమయానికి మధ్యంతర రిపోర్టును సుప్రీంకోర్టుకు సమర్పించనునుంది.మరోవైపు చీఫ్ సెక్రటరీపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కౌంటర్ అఫిడవిట్‌లో పూర్తి వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. దీంతో పొందుపర్చాల్సిన అంశాలపై రెవెన్యూ, అటవీ, పరిశ్రమల శాఖ అధికారులతో పలుమార్లు సమావేశమైన చీఫ్ సెక్రటరీ .. ఆ భూమితో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేకపోవడం, పూర్తిగా రెవెన్యూశాఖకు చెందినదేనని ధృవీకరించే రికార్డులు, ఉమ్మడి రాష్ట్రంలో

ఆ భూమిని ప్రైవేటు సంస్థకు అప్పజెప్తూ తీసుకున్న నిర్ణయం.. వీటన్నింటినీ ఆ అఫిడవిట్‌లో పొందుపర్చాలని సీఎస్ భావిస్తున్నారు.జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, చెట్ల నరికివేత, వన్యప్రాణుల సంచారం, భూయాజమాన్య హక్కులు తదితర లీగల్ అంశాలపై సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపుల తర్వాత అఫిడవిట్‌కు తుది రూపు ఇచ్చే అవకాశముంది. ప్రభుత్వ ఉద్దేశాలన్నింటినీ న్యాయవాదులకు వివరించి ఈ నెల 16న దీటుగా వాదనలను వినిపించాలన్నదే సీఎస్ టీమ్ ఢిల్లీ టూర్ ప్రధాన లక్ష్యం.

# కేటీఆర్ లో ఎంత మార్పో....

హైదరాబాద్, ఏప్రిల్ 14,జై శ్రీరామ్. జైజై శ్రీరామ్. హనుమాన్ జయంతి ధూంధాంగా జరిగింది. శోభయాత్రతో మారుమోగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు.. మాలధారులకు సామూహిక భోజనాలతో పండగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తన సొంత నియోజకవర్గం సిరిసిల్లలో హనుమాన్ జయంతి వేడుకలకు హాజరయ్యారు. పూజలు నిర్వహించి.. భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జై శ్రీరామ్.. జై హనుమాన్.. అంటూ గొంతెత్తి నినదించారు. ఆ వీడియోను బీజేపీ శ్రేణులు ఇప్పుడు విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. గతంలో శ్రీరాముడి గురించి కేటీఆర్ చేసిన కామెంట్స్‌ను, ఇప్పటి విజువల్స్‌ను ఎడిట్ చేసి.. మీమ్స్‌తో సోషల్ మీడియాలో దుమ్ము రేపుతున్నారు.జై శ్రీరామ్ నినాదంపై గతంలో కేటీఆర్ కాంట్రవర్సీ వ్యాఖ్యలు చేశారు. బీజేపీని, మోదీని విమర్శించే క్రమంలో.. జై శ్రీరామ్ నినాదం ఏమైనా కడుపు నింపుతుందా? అని అన్నారు. ఎవరైనా పిల్లలు జై శ్రీరామ్ అంటే వారిని కూడా సంజాయించాలే.. అని కేటీఆర్ అనడం అప్పట్లో వివాదంగా మారింది.కాలం గిర్రున తిరిగి.. అధికారం తిరగబడటంతో.. కేటీఆర్‌లోనూ మార్పు వచ్చిందంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. జై శ్రీరామ్ నినాదంతో కడుపు నిండుతుందా? అన్న నాయకుడే ఇప్పుడు హనుమాన్ జయంతి వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వామి కావడంపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. తానూ హిందువునేనని, దేవుడిని మొక్కుతానని, పూజలు చేస్తానని.. అనడమే కానీ కేటీఆర్ ఇలా బహిరంగంగా దైవకార్యక్రమంలో పాల్గొనడం అరుదనే చెబుతున్నారు. ఎమ్మెల్సీ కవిత మాత్రం తరుచూ కొండగట్టు అంజన్న ఆలయానికి వెళ్తుంటారు కానీ.. కేటీఆర్ అలా గుళ్లకు, ఇలా పూజలు అటెండైన సందర్భాలు తక్కువే. తాజాగా హనుమాన్ జయంతికి సిరిసిల్లకు వెళ్లడం.. భక్తులతో కలిసిపోవడం.. రాజకీయంగానూ ఇంట్రెస్టింగ్ పాయింట్.తెలంగాణలో అధికార కాంగ్రెస్ జోరు మీదుంది. బీజేపీ సైతం నేనున్నానంటోంది. మధ్యలో బీఆర్ఎస్ పరిస్థితే కాస్త తేడాగా ఉంది. నెంబర్ 2 కోసమా? నెంబర్ 3 కోసమా? గులాబీ పోరాటం ఏ స్థానం కోసమో అర్థం కాకుండా పోతోంది. ఇక, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హనుమాన్ భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. కొండగట్టు అంజన్న మహిమ అది. ఇప్పుడిలా హనుమాన్ పూజలకు హాజరై.. అటెండెన్స్ వేసుకొని.. అలా రామభక్తులకు సన్నిహితం కావాలనా కేటీఆర్ ప్లాన్ అని బీజేపీ అనుమానంగా చూస్తోంది. ఆ పార్టీ సోషల్ మీడియా శ్రేణులు మాత్రం కేటీఆర్ పాత డైలాగ్‌ను మళ్లీ బయటకు తీసి.. కొత్తగా వైరల్ చేస్తున్నారు. ఇదంతా బీజేపీ ఎఫెక్ట్ అని.. కాషాయ పార్టీకి భయపడే కేటీఆర్ రామ జపం చేస్తున్నారంటూ మీమ్స్, సెటైర్స్, ట్రోల్స్‌తో చెడుగుడు ఆడుకుంటున్నారు.

# ఓల్డ్ సిటీ మెట్రో పరిహారం కోసం 212 కోట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 14,)ఓల్డ్ సిటీ ప్రజల చిరకాల స్వప్నం సాకారం కాబోతోంది. మెట్రో రైలు పరుగులు పెట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. ఎంజీబీఎస్ నుండి చంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో మెట్రో రైలు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి విస్తరణ పనుల పురోగతిని సమీక్షించి, స్థల సేకరణ వేగంగా సాగుతోందని వెల్లడించారు.మొత్తం ఈ మార్గంలో 1100 ప్రభావిత ఆస్తులు ఉండగా, ఇప్పటి వరకు 205 ఆస్తులకు చెక్కుల పంపిణీ జరిగిందని, ఆయా ఆస్తులకు సంబంధించిన రూ. 212 కోట్ల నష్టపరిహారం ఇప్పటికే చెల్లించడం జరిగిందని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ప్రభావిత ఆస్తుల యజమానులు స్వచ్ఛందంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని ఆమోదించి ముందుకు వచ్చి తమ ఆస్తులను మెట్రో మార్గం కోసం ఇచ్చారని ఆయన తెలిపారు. ప్రజల సహకారం లేకుండా ఈ ప్రాజెక్టు ముందుకు సాగడం కష్టమని ఆయన అన్నారు.

ఈ మార్గంలో ఇరువైపులా చిక్కుముడులుగా ఉన్న కొన్ని క్లిష్టమైన విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లను అత్యంత అప్రమత్తంగా తొలగించి తమ ఇంజినీరింగ్ సిబ్బంది మార్గాన్ని సుగమం చేసారని మెట్రో ఎండీ వెల్లడించారు. మెట్రో అధికారులతో పాటు, రెవిన్యూ, పోలీస్ పర్యవేక్షణలో మెట్రో మార్గం విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇప్పటికే రోడ్డు విస్తరణ కోసం పలు భవనాలు, కట్టడాలను కూల్చివేసి, అవశేషాలను తొలగించడం జరిగిందని చెప్పారు. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి రోడ్డు విస్తరణ ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. సున్నితమైన కట్టడాలకు ఎటువంటి ముప్పు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా విస్తరణ పనుల వేగం కొంత తగ్గినప్పటికీ, ఇప్పుడు అవి మళ్ళీ పుంజుకుని పాతనగరంలోని చారిత్రాత్మక కట్టడాలకు ఎటువంటి నష్టం జరగకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు త్వరితగతిన పాతనగరం విస్తరణ పనులు పూర్తి చేసి, కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే మెట్రో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

## డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం..

### ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్...

జమ్మికుంట సోమవారం జమ్మికుంట పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా స్పందన బ్లడ్ బ్యాంకులో కాంగ్రెస్ యువ నాయకుడు పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జాద్, కాంగ్రెస్ ఎస్టి సెల్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాసపల్లి సాగర్, లు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాట్లాడుతూ అంబేద్కర్, జయంతి సందర్భంగా ఇలాంటి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా శుభ సూచకం అభినందనీయం అని ఇలాంటి కార్యక్రమాలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఉంటాయని రక్తదానం చేయడం వల్ల ప్రాణాలను కాపాడిన వారు అవుతారని కొనియాడుతూ ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మన దేశంలో పుట్టడం దేశ కీర్తిని ఖ్యాతిని పెంపొందించే విధంగా వారు చేసిన సేవలు అనేకం నేటి యువత ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఇంకా తెలియాల్సిన చాలా విషయాలు యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, శ్రీకాంత్, ఓంకార్, వెంకటేష్, సురేష్, శ్యామ్, అక్రమ్, అజయ్, వంశీ, అఖిల్, కిరణ్, రోహిత్, సంతోష్, మహేష్, నవీన్ వీరంతా రక్తదానం చేయడం జరిగింది మరియు యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ , అంబాల అరుణ్, సలిగంటి సతీష్, రాచపల్లి రజనీ కుమార్, రాచపల్లి సురేష్ లు పాల్గొన్నారు..

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారు : లింగాల కమలరాజు

మధిర, ఏప్రిల్ 14 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే కేసీఆర్ కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమలరాజు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? రాజ్యాంగంలో పొందిపరిచిన అంశాలకు అనుగుణంగా ఈ రాష్ట్రం సాధించుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. హైదరాబాద్‌లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఆ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక్కసారి కూడా పూలమాలవేసి గౌరవించింది లేదన్నారు. దళితుల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం తెస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా దళితులకు అందించలేదని విమర్శించారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో 10 శాతం లబ్ధిదారులకు రావాల్సిన డబ్బులను కూడా ఇంకా ఈ ప్రభుత్వం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని, దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు విక్కీ కృష్ణ ప్రసాద్, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరగ శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, పాల్వవంచ రామారావు, చావా వేణు బాబు, ఉమామహేశ్వర్ రెడ్డి, పరిష శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

### -రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
### -మంథని బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని ఏప్రిల్ 14, అణగారిన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని.ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.

# రాజకీయాల్లోకి ఏబీవీ...

రాజమండ్రి, ఏప్రిల్ 14, ఏపీ మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. రాజకీయాల్లోకి రావాలని అనిపించిందని, అందుకే రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. మెరుగైన సమాజం కోసం పాటు పడేందుకే వస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ పదవులు ఆశించి మాత్రం కాదన్నారు. మాజీ సీఎం జగన్‌తో తనకు ఎలాంటి విభేదాలు, వ్యక్తిగత కక్షలు అస్సలు లేవన్నది ఆయన మాట. జగన్ అక్రమాలను కచ్చితంగా బయటకు తెస్తానని కుండబద్దలు కొట్టేశారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కోడికత్తి శ్రీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఐపీఎస్ అధికారి మాట్లాడారు. ఊహించలేని విధంగా విధ్వంసం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్లు ఊహించని డ్యామేజ్ జరిగిందన్నారు. జగన్ పార్టీ, పునాదులు నేరాలు, హత్యలు, అవినీతి, అరాచకం, అణిచివేత పునాదులపై నిర్మించారన్నారు. రాజకీయాలంటే కేవలం సంపాదన, అడ్డు వచ్చినవారిని అణిచివేయడమేన్నారు. ప్రజల గురించి ఆయనకు ఏమాత్రం పట్టలేదన్నారు. వయస్సు వచ్చిన దగ్గర నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వరకు ఆయన చేసిన పనులన్నీ ఇవేనన్నారు. ఆయనలాంటి మనసత్వం ఉన్నవారిని, సభ్యత సంస్కారం లేని వారిని పెంచి పోషిస్తారని, అలాంటి వారికే ప్రమోషన్లు సైతం ఇస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతలు ఇళ్లు, ఆఫీసులపై దాడి చేసిన వారికి మాత్రమే ప్రమోషన్ ఆయన ఇస్తారని గుర్తు చేశారు. ప్రజాలను కుల, మత వర్గాలుగా విభజించి తన దోపిడీని సాగించాలనే ఆలోచనున్న వ్యక్తిని అన్నారు. ఆయన్ని అనుసరిస్తే సమాజం ఎటువైపు వెళ్తుందో ఊహించలేమన్నారు. జగన్ అధికారంలోకి రాకముందు బలైన వ్యక్తి కోడి కత్తి శ్రీను అని చెప్పారు ఏబీవీ. దళిత యువకుడి జీవితాన్ని చిదిమేసిన వ్యక్తి జగన అని అన్నారు. ఆ కేసుకు సంబంధించి ముఖ్యమైన పత్రాలు ఆయన మీడియాకు అందజేశారు. కోడికత్తి శ్రీను వ్యవహారం మాత్రమే కాదని, ఎన్నో విషయాల్లో ఆయన స్వభావం బయటపెట్టుకున్నారని వివరించారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు, మీడియా ముందు చెబుతానని వెల్లడించారు. ఆయన మాటల వ్యవహారశైలిని గమనించినవాళ్లు మాత్రం అయితే జనసేన, లేకుంటే బీజేపీలో చేరడం ఖాయమని అంటున్నారు. 2014-19 మధ్యకాలంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించారు ఏబీ వెంకటేశ్వరరావు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక ఆరోపణలతో ఆయన్ని సస్పెండ్ చేసింది. గడిచిన ఐదేళ్లు జగన్ ప్రభుత్వంపై పోరాటం చేశారు ఆయన. పదవీ విరమణకు ముందు ఉదయం డ్యూటీలో జాయిన్ అయి సాయంత్రం రిటైర్ తీసుకున్నారు.

# ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్

విజయవాడ, ఏప్రిల్ 14, ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ చోటు చేసుకుంది. విజయవాడ సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వారంలోనే రెండోసారి మాల్‌ప్రాక్టీస్ బయటపడింది. దీంతో పరీక్షల నిర్వహణలో జరిగిన లోపంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే డబ్బులు కూడా చేతులు మారాయని ఆరోపణలు వస్తున్నాయి. విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పార్ట్-1 కమ్యూనిటీ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు పట్టుపడ్డారు. వారి హాల్ టిక్కెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. వారు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు విచారణకు హాజరుకానున్నారు. సరిగ్గా మూడు రోజుల క్రితమే సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలోనే ఎంబీబీఎస్ చివరి సంవత్సరం జనరల్ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ చోటు చేసుకుంది. పరీక్షలు రాస్తున్న సమయంలో ముగ్గురు విద్యార్థులు జేబుల్లో స్లిప్పులు ఉన్నాయి. వాటిని గుర్తించిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉన్నతాధికారులు హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు, నిమ్రా మెడికల్ కాలేజీకి చెందిన ఒకరు స్లిప్‌లతో మాల్ ప్రాక్టీస్ చేశారు. ఆ ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు హాజరయ్యారు. ఇంకా ఈ ఘటన మరవకముందే తాజాగా శనివారం మరో ఘటన చోటు చేసుకుంది. విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి అనుబంధంగా ఉన్న అన్ని గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో పరీక్షలు జరుగుతున్నాయి. అయితే విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వరుసగా మాల్‌ప్రాక్టీస్ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. అయితే పరీక్షలకు ఎగ్జామినర్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లుగా వైద్యులు కానివారిని నియమించారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. శనివారం జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు. సెల్‌ఫోన్‌లు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లడంతోనే మాల్ ప్రాక్టీస్ జరుగుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. దీనిపై స్పందించిన రిజిస్ట్రార్ రాధికారెడ్డి మాల్ ప్రాక్టీస్ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, ఎగ్జామినర్లకు మెమోలు ఇస్తామని అన్నారు. ఇక నుంచి యూనివర్శటీ నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు పంపి ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా చూస్తామని అన్నారు. బాధ్యుతలపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఇటీవలి పారా మెడికల్ కోర్సుల పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి.

# నేడు ప్రపంచ కళా దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ కళా దినోత్సవాన్ని ప్రతి ఏట ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. సృజనాత్మకతపై ప్రపంచంవ్యాప్తంగా అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించింది. గ్వాడలజరాలో జరిగిన ప్రపంచ కళల అసోసియేషన్ యొక్క 17వ సమావేశంలో ఏప్రిల్ 15న ప్రపంచ కళా దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతిపాదన పంపడంతోపాటూ 2012లో మొదటిసారిగా ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. టర్కీ దేశపు బెడ్రీ బయకమ్ ఈ ప్రతిపాదనకు సహాయం అందించగా, రోసా మరియా బురిల్లో వెలస్కో (మెక్సికో), అన్నే పుర్నీ (ఫ్రాన్స్), లియు డావీ (చైనా), క్రిస్టోస్ సైమోనైడ్స్ (సైప్రస్), అండర్స్ లిడెన్ (స్వీడన్), కాన్ ఐరీ (జపాన్), పావెల్ క్రాల్ (స్లోవేకియా), దేవ్ చౌరామున్ (మారిషస్), హిల్డే రాంగ్స్కోగ్ (నార్వే) తదితరులు సంతకాలు చేశారు. దాంతో ఈ ప్రతిపాదన ఏకగ్రీవంగా అంగీకరించబడింది. ఇటలీకు చెందిన చిత్రకారుడు లియొనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవం నిర్ణయించబడింది. కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచాడు.

# మళ్లీ కీలకంగా సజ్జల

విజయవాడ, ఏప్రిల్ 14, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ రాజకీయ వ్యవవహారాల కమిటీని పునర్ వ్యవస్థీకరించారు. కీలక నేతగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని చైర్మన్ గా ప్రకటించారు. మరో 33 మంది సభ్యులను ప్రకటించారు. ఈ కమిటీ నిర్ణయాల ద్వారా పార్టీ కార్యక్రమాలు ఖరారు అవుతాయి. నిజానికి వైసీపీలో పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మొదటి నుంచి ఉంది. ఇది ఓ రకంగా పొలిట్ బ్యూరో లాంటిది. కానీ సమావేశాలు జరిగినట్లుగా పెద్దగా సమాచారం బయటకు రాదు. పార్టీ పదవులు ఇవ్వాలనుకున్న సీనియర్లకు



ఇందులో సభ్యులుగా నియమించేవారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డితో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి తీసుకునే నిర్ణయాలతో పార్టీ కార్యక్రమాలు నడిచిపోయేవి. ఇప్పుడు పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో పీఏసీని ఏర్పాటు చేసినట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీని నడిపించే ఈ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీకి సజ్జల రామకృష్ణారెడ్డిని ఇంచార్జ్ గా నియమించడం ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఓ కోటరీలో ఉండిపోయారని.. ఆ కోటరీకి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వం వహిస్తారన్న ఆరోపణలు కొంత కాలంగా వస్తున్నాయి. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకోలేదు. మళ్లీ సజ్జల రామకృష్ణారెడ్డికే ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు పార్టీలోని ఆయన వ్యతిరేకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకే పరిమితమవుతున్నారు. వారంలో రెండు, మూడు రోజులు మాత్రమే తాడేపల్లి నివాసానికి వస్తున్నారు. పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డినే మిగతా అన్ని విషయాలు చూసుకునేందుకు వీలుగా పీఏసీకి కన్వీనర్ పదవి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన సలహాదారుగా సజ్జల ఉన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించేవారు. అయితే ఆయన తీరు వల్లనే పార్టీ ఓడిపోయిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కోటరీ పేరుతో జగన్ కు అత్యంత సన్నిహితుడు అయిన విజయసాయిరెడ్డి పార్టీ వీడటంతో సజ్జల రామకృష్ణారెడ్డికి ఎదురు లేకుండా పోయింది. ఆయన పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆయన చెప్పిందే వేదమని.. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయనను కాదనలేని పరిస్థితి వచ్చిందన్న అభిప్రాయం వైసీపీలో వినిపిస్తోంది. విజయసాయిరెడ్డి ఉక్కపోత తట్టుకోలేక బయటకు వచ్చారు.. ఇప్పుడు సజ్జలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఇష్టం లేని మరికొంత మంది నేతలు కూడా బయటకు వస్తారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ ను నేరుగా కలవడానికి నేతలకు అవకాశం లేదు. సజ్జల ద్వారానే జరగాలి. ఆయన తమను జగన్ వద్దకు పోనివ్వడం లేదని చాలా మంది ఫీలవుతున్నారు. వీరు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# మంత్రుల పేషీలపై అవే కళ్లు

## వారిని వదిలించుకోవాలని వార్నింగ్

విజయవాడ, ఏప్రిల్ 14, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పేషీలపై ఒక కన్నేసి ఉంచారు. నిరంతరం నిఘా పెట్టారు. మంత్రుల పేషీల్లోని ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో వారిపై చర్యలకు దిగుతున్నారు. నేరుగా ఆయన రంగంలోకి దిగి వారిని తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి అరోపణలు రావడంతో అతనిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంటలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటూ మంత్రుల పేషీల్లో ఏమాత్రం అవినీతి జరుగుతున్నప్పటికీ వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. అవినీతిని సహించేది లేదని, అవినీతికి పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని చంద్రబాబు తరుచూ హెచ్చరిస్తూనే ఉన్నారు. అధికారిక వర్గాల్లో అవినీతి జాడ్యం అధికంగా ఉందని, వైసీపీ హయాంలో ఈ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మారాలన్నారు. అయినా, కొంతమంది అధికారులు మారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలోనే ఆ అధికారుల తీరుపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది మంత్రుల ఓఎస్డీ, పీఎస్ , పీఏలపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై నిఘా వర్గాల నుంచి ఎప్పటికప్పుడు చంద్రబాబు నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మంగళవారం ఏపీ కేబినేట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో మంత్రుల పేషిలో కొనసాగుతున్న అవినీతి వ్యవహారంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి హెచ్చరించినా కొంతమంది మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి ఆరోపణలు రావడంతో అతని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలోనూ హోంమంత్రి అనిత పీఏపై ఫిర్యాదులు రాగానే విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. మరికొంతమంది మంత్రుల సిబ్బందిపై ఆరోపణలు వస్తుండటంతో కేబినేట్ భేటీ సందర్భంగా సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కొందరు మంత్రులు హెచ్చరించినా వినకపోవడంతో వారిపై నేరుగా చర్యలకు దిగుతున్నారు. గతంలోనూ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై ఫిర్యాదులు రావడంతో వెంటనే విధుల నుంచి తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇంకా అనేక మంది మంత్రుల పేషీల్లో ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న నిఘా సంస్థల నివేదికలతో చంద్రబాబు నాయుడు మంత్రులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. గుడ్డిగా వారిని నమ్మవద్దని, వారిపై ఒక కన్నేసి ఉంచాలని చెబుతున్నప్పటికీ వారిపై ఎక్కువగా ఆధారపడుతున్న మంత్రుల పేషీల్లోనే ఈ రకమైన తతంగం జరుగుతుందని గుర్తించారు. దీంతో మంత్రులకు తెలియకుండానే వారి పేషీల్లోని సిబ్బందిని తొలగిస్తున్నట్లు జీఏడీ నుంచి ఆదేశాలు అందతుండం విశేషం. ఈ విషయంపై మంగళవారం జరిగే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు మరోసారి మంత్రులకు క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రులు కేవలం తమ శాఖపైన దృష్టి పెట్టడమే కాకుండా తన పేషీలో ఏ: జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తగా లేకపోతే వారు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారని చంద్రబాబు కేబినెట్ మీటింగ్ లో గట్టిగా చెప్పనున్నారు. ఇప్పటికే కొందరు మంత్రుల ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన నివేదికలను కూడా మంత్రుల ముందు ఉంచనున్నారు. ఇలా ఉపేక్షించుకుంటూ వెళితే మంత్రులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్న హెచ్చరికలు చంద్రబాబు జారీ చేయనున్నారు. దీంతో ఏ మంత్రులకు క్లాస్ పీకుతారన్నది ఉత్కంఠగా మారింది.

# ముందుకా... వెనక్కా...

## నిలిచిపోతున్న ఇంటర్నేషనల్ సర్వీసులు

విశాఖపట్టణం, ఏప్రిల్ 14, ఆంధ్రప్రదేశ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం నుంచి కొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిపివేశారు. మరికొన్ని అంతర్జాతీయ విమన సర్వీసులు ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ పరిణామం విశాఖపట్నం అభివృద్ధిపై ఇది తీవ్ర ప్రభావం పడనుందని విశాఖ వాసులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రానికి, అందులోనూ ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం పట్ల ఆ ప్రాంత వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. సోషల్ మీడియా వేదికంగా విశాఖపట్నం అభివృద్ధిపై ప్రశ్నలు కురిపిస్తున్నారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన కనెక్టవిటీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీకి దుబాయ్ విమానం తీసుకొస్తామని, వియత్నాం నుంచి సర్వీసు తీసుకొస్తామని అన్నారు. అలాగే దేశంలోని అన్ని ప్రాంతాలకు విశాఖపట్నం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన ప్రకటనకు విరుద్ధంగా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైజాగ్ నుంచి బ్యాంకాక్, కౌలాలంపూర్ (మలేషియా) సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. వైజాగ్ నుంచి దుబాయ్ సర్వీస్ విజయవాడకు వెళ్లిపోయింది. వియత్నాం సర్వీస్ హైదరాబాద్‌కు వెళ్లిపోయింది. జాతీయ, అంతర్జాతీయ సర్వీసులతో కళకళలాడుతున్న వైజాగ్ ఎయిర్‌పోర్టు, ఇప్పుడు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేయడంతో వెలవెలబోతుందని అక్కడి వారు తెలిపారు. మే 1 నుంచి నిలిచిపోనున్న సర్వీసులుకరోనా తరువాత అంతర్జాతీయ సర్వీసులు వైజాగ్ నుంచి అవసరమని భావించిన అప్పటి ప్రభుత్వం సింగపూర్ సర్వీస్‌ను మొదల పెట్టింది. విశాఖ నుంచి ఎయిర్ ఏసియా సంస్థ 2023 ఏప్రిల్ 9న బ్యాంకాక్‌కు, 2024 ఏప్రిల్ 26న కౌలాలంపూర్ (మలేషియా)కు అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించింది. బ్యాంకాక్ సర్వీసులో ప్రతిరోజూ దాదాపు 200 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నాయి. కౌలాలంపూర్ సర్వీస్ ప్రతి రోజూ 150 నుంచి 200 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే ఈ రెండు సర్వీసులను మే 1 నుంచి నిలిపేస్తున్నట్లు ఎయిర్‌ఏసియా సంస్థ ప్రకటించింది. ఇక నుంచి వైజాగ్ నుంచి ఒకే ఒక్క సింగపూర్ సర్వీస్ నడవనుంది. విశాఖ నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసు నిర్వహించేందుకు సిద్ధం కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో విజయవాడ నుంచి ప్రారంభించింది. వైజాగ్ నుంచి వియత్నాంలోని ప్రధాన నగరం హోచిమిన్ సిటీకి ఈ ఏడాది సర్వీసు ప్రారంభిస్తామని వియట్‌జెట్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. అయితే ఈ సర్వీస్ హైదరాబాద్ నుంచి ప్రారంభించారు.

# 6 లైన్ రోడ్డుగా నేషనల్ హైవే 65

విజయవాడ, ఏప్రిల్ 14, హార్బర్లను నేషనల్ హైవేలకు అనుసంధానం చేయాలనే ప్రతిపాదనలు ఇటీవల తెరపైకి వచ్చాయి. దీంట్లో భాగంగా.. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదానిరి విస్తరించనున్నారు. దీంతో ఈ మార్గంలో ఉన్న ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. విజయవాడ- మచిలీపట్నం నేషనల్ హైవే 65ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు.. ఎన్‌హెచ్ఏఐ కార్యాచరణ ప్రారంభించింది. జాతీయ రహదారులను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా.. ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలో మీటర్ల మేర ఉంది. దీంట్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కంకిపాడు- ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం సమీపంలో క్రాస్ అవుతుంది. 2. చలివేంద్రపాలెం నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న 4 వరుసల రోడ్డును ఆరు వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం సమీపంలో ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారి రెండు వరుసలుతో ఉంది. దీన్ని మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కి.మీలతోపాటు 3.7 కి.మీ. మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్ఏఐ చేపడుతుంది. ఒంగోలు- కత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) పర్యవేక్షిస్తుంది. ఈ రహదారికి చెందిన డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య, ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో.. ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు.. విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుంచి పోరంకి, పెనమలూరు కూడలి, కంకిపాడు మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర ఉన్న మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు. విజయవాడ నగర పరిధిలో వాహన రద్దీ ఈ పరిధిలోనే ఎక్కువగా ఉంటుంది.

# అమరావతిలో మళ్లీ భూ సేకరణ...


అమరావతి, ఏప్రిల్ 14, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రాజధాని అమరావతి పనులు పునః ప్రారంభం అయ్యాయి. కీలక పనులకు టెండర్లను పిలవడానికి సీఆర్డీఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అటు కేంద్రం సహకారం, ఇటు బ్యాంకుల రుణాలు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అమరావతి విస్తరణకు మరో 30 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. జధాని అమరావతి రైతులపై మరో పిడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. కోర్ కాపిటల్ బయట మరో ముప్ఫయివేల ఎకరాలను భూమిని సేకరించాలని భావిస్తుంది. రాజధాని భవిష్యత్ అవసరాల కోసం ఈ ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న భూములకు అదనంగా మరో ముప్ఫయి వేల ఎకరాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది. రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం, రైల్వే లైన్, పారిశ్రామిక సంస్థల కోసం ఈ ముప్ఫయివేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం రైతులను ఒప్పించి ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే రాజధాని రైతులు 29 గ్రామాల పరిధిలో 32 వేల ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చారు. అందులో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఈ పనుల కోసం టెండర్లను పిలిచి ఖరారు చేశారు.. 1. అమరావతి విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 30 వేల ఎకరాలను సేకరించాలని యోచిస్తోంది. ఇది అంతర్జాతీయ విమానాశ్రయం, రింగ్ రోడ్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు తోడ్పడుతుంది. రాజధాని చుట్టూ భూ సేకరణపై సీఆర్డీఏ కసరత్తు చేస్తోంది. 2. అమరావతి కోర్ క్యాపిటల్ వెలుపల ఉన్న 20కి పైగా గ్రామాల్లో ఈ భూసేకరణ చేపట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. 3. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు టెక్నో-ఫీజిబిలిటీ నివేదిక కోసం ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. సాంకేతిక నివేదికను త్వరగా రూపొందించి కేంద్ర పౌర విమానయాన శాఖకు పంపనున్నారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చాక తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఎయిర్‌పోర్ట్ కోసం కొత్త సేకరించే భూమిలో స్థలాన్ని కేటాయించే అవకాశం ఉంది. 4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్‌ను నిర్మించాలని యోచిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌లలో ఒకటిగా ఉంటుందని చెబుతున్నారు. దాదాపు 1500 ఎకరాల్లో దీన్ని నిర్మించే అవకాశం ఉంది. భవిష్యత్తు అవసరాల కోసం దీనికి అదనంగా భూమిని కేటాయించే అవకాశం ఉంది. 5. రాజధాని అమరావతిలో ఇప్పటికే ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్నింటిని స్థాపించే అవకాశం ఉంది. వాటి స్థాపనకు ఇబ్బంది లేకుండా భూసేకరణ చేసి ఉంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. 6. అమరావతి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం రాయితీ ధరలకు భూమిని కేటాయించే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూమిని కాకుండా.. కొత్తగా సేకరించిన దాంట్లో ఇవ్వాలని సర్కారు యోచిస్తున్నట్టు సమాచారం. 7. రాష్ట్ర ప్రభుత్వం కూడా అమరావతిలో కొన్ని కొత్త నిర్మాణాలు చేపట్టాలని భావిస్తోంది. అందుకోసం చాలా భూమి అవసరం. అందుకే కొత్తగా భూసేకరణ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. 8. అమరావతిని ఒక ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ఇక్కడ అవకాశాలు ఉన్నాయి. వాటికి కూడా భూమి కొరత లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది.

# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. . ఎలా తింటే మంచిది?




బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైట్‌రీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె , ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాన్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. "పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!" 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. "పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! " 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది. ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. "మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!" గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి. కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి. స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు. పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. తగినంత నీరు తాగండి. ఒత్తిడిని తగ్గించుకోండి. పరిసరాలను చల్లగా ఉంచండి. కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. " నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?" కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.

# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?




పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?" మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. "రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!" జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!" తేడాలు – లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. " బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?" జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. "జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి." జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది



కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి" ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి




# అందులో సునీల్ రికమండేషన్ హీరోనా!



: సునీల్ సెకెండ్ ఇన్నింగ్స్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. కమెడియన్ గా, హీరోగా నటించిన సునీల్ ఇప్పుడు విలన్ పాత్రలు పోషిస్తూ సక్సెస్ అవుతున్నాడు. వైవిధ్యమైన ఆహార్యంతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నాడు. ఇటీవల రిలీజ్ అయిన తమిళ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన సినిమాలో సునీల్ పాత్రకు మంచి వెయిట్ ఉంది. సాధారణంగా తమిళ సినిమాల్లో తెలుగు నటులకు అవకాశాలు రావడం కష్టమైన పనే. కోలీవుడ్ నటులకు ఇచ్చిన ప్రాధన్యత అక్కడ దర్శక హీరోలు తెలుగు నటులకు ఇవ్వరు. అందులోనూ తెలుగు వాళ్లతో టచ్ లో లేని తమిళ దర్శకులు అసలే ఛాన్స్ ఇవ్వరు. అయితే ఆధిక్ రవిచంద్రన్ సునీల్ ని ఎంపిక చేయడం అన్నది సర్ ప్రైజ్ అనే చెప్పాలి. మరి ఈ ఛాన్స్ ఎలా సాధ్యమైంది? అంటే అందుకు అసలు కారకుడు హీరో అజిత్ అని తేలింది. ఈ విషయాన్ని స్వయంగా ఆధిక్ రవిచంద్రన్ తెలిపాడు. సినిమా సక్సెస్ అయిన నేపథ్యంలో హైదరాబాద్ లో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ఆధిక్ ఈ విషయాన్ని చెప్పాడు. సునీల్ పాత్ర సినిమా కు కీలకంగా మారడం విశేషమన్నారు. ఈ సినిమాకు తెలుగు నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. మెట్రో పాలిటన్ ఆడియన్స్ ఈ సినిమాకు బాగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా ప్రారంభమైన పావుగంట బోర్ కొట్టినా? అజిత్ గ్యాంగ్ స్టర్ అంశం రివీల్ అయిన దగ్గర నుంచి చివరి వరకూ స్క్రీన్ ప్లే పరుగులు పెట్టిస్తుంది. ఎక్కడా ల్యాగ్ లేకుండా ఇంట్రెస్టింగ్ గా కథను, కథనాన్ని నడిపించారు. ఈ సినిమా విజయంతో ఆధిక్ రవిచంద్రన్ కు మంచి అవకాశాలు అందుకుంటాడు. ఇప్ప టికే ఆధిక్ పై టాలీవుడ్ హీరోల కన్ను పడిందనే వార్త ప్రచారంలోకి వస్తోంది.



# హిట్ 3 ట్రైలర్.. నరకాన్ని తలపిస్తోన్న అర్జున్ సర్కార్ ఊచకోత





న్యాచురల్ స్టార్ నాని నుంచి మరోసారి ఓ డిఫరెంట్ గెటప్‌లో మాస్ ట్రాన్స్ఫర్మేషన్‌ను చూపించే ట్రైలర్ వచ్చేసింది. మే 1న విడుదల కానున్న హిట్ 3: ది థర్డ్ కేస్ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఆ ట్రైలర్ చూస్తే నాని తన క్యారెక్టర్ లో ఎలాంటి మాస్ ఫెవర్ తీసుకురాబోతున్నాడో స్పష్టమవుతుంది. ఈసారి నాని పాత్ర పేరు అర్జున్ సర్కార్. ఓ బ్రూటల్ పోలీస్ అధికారిగా కనిపిస్తున్న నాని పాత్రలో ఎన్నో లేయర్స్ ఉన్నాయి.ి, విభిన్న లైటింగ్ స్కీమ్స్‌తో కనిపించడం సినిమాకు ఉన్న కొత్త వాతావరణాన్ని తెలిపేలా ఉంది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టెక్నికల్‌గా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ట్రైలర్‌లో నాని ఊచకోత సీన్లు నిజంగా గుగుర్పొట్టేలా ఉన్నాయి. జనంలో ఉంటే అర్జున్.. క్రిమినల్స్ మధ్యలో ఉంటే సర్కార్.. అని క్యారేక్టర్ ను బలంగా హైలెట్ చేశారు. క్రిమినల్స్ ను అసలు ఏమాత్రం వదిలి పెట్టకూడదనే తత్వంతో ఉండే అర్జున్ సర్కార్ లో ఓ లవ్ ఏమోషన్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అతని క్యారెక్టర్ ను చాగంటి ప్రవచనంతో హైలెట్ చేయడం మరో విశేషం. ముఖ్యంగా ఓ డ్రింక్ సీన్ తర్వాత ఆయన మెల్లిగా రగిలిపోతూ అరుస్తూ చెప్పే డైలాగ్ "అబ్కి బార్ అర్జున్ సర్కార్" మాస్ బ్లాక్ బస్టర్ వేటకు సంకేతమవుతుంది. ఈసారి నాని తన కంఫర్ట్ జోన్‌ను దాటి వెళ్లి మరింత హోరాహోరీగా, ఊహించని యాంగిల్‌లో కనిపిస్తున్నాడు. ట్రైలర్‌ను చూస్తే, కథలో ఏదో జరుగుతుందనే ఆసక్తి కలుగుతుంది. కథ అంతా చెప్పకుండా, కేవలం క్యారెక్టర్ హైలైట్స్, విజువల్స్, మూడ్‌ను చూపించి ప్రేక్షకుడిని ఆకర్షించే విధంగా కట్ చేశారు. నాని కనిపించిన ప్రతీ ఫ్రేమ్‌లో డిఫరెంట్ ఎనర్జీ కనిపిస్తుంది. ముఖ్యంగా చంపే విధానం నరకాన్ని తలపించేలా ఉందనే కామెంట్స్ వస్తున్నాయి. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో మిక్కీ జే మేయర్ మరోసారి తన మార్క్ చూపించారు. ట్రైలర్‌కు అతని సంగీతం అదనపు బలంగా మారింది. అలాగే ప్రొడక్షన్ డిజైన్, స్టైలిష్ ఫ్రేమ్స్ సినిమాను విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌గా మలుస్తున్నాయి. నిర్మాత ప్రశాంతి త్రిపినేని సినిమా కంటెంట్‌కి ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో నిర్మించడం స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తానికి 'హిట్ 3' ట్రైలర్ చూసిన తరువాత అందరిలోనూ ఒకే మాట వినిపిస్తుంది "ఈసారి నాని ఊచకోత గట్టిగానే ఉండబోతోంది.. బ్రూటల్ అర్జున్ సర్కార్" అని కామెంట్ చేస్తున్నారు. మే 1వ తేదీన ఈ సినిమా థియేటర్లలోకి వస్తోంది. ఇప్పటివరకు మెల్లిగా వెళ్లిన హిట్ ఫ్రాంచైజీకి ఈసారి నాని రూపంలో బిగ్ బాంగ్ అనిపించేలా ఉంది.


# నిర్మాణ రంగంలోకి హీరోయిన్ నాల్గవ ప్రాజెక్ట్!

# 'వార్ 2' కోసం మళ్లీ అరవింద సమేత సీన్ రిపీట్!

జక్కన్న తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా విజువల్ వండర్ ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో ఎన్టీఆర్ క్రేజ్ దేశ వ్యాప్తం అయింది. కొమురం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ పలికించిన హావ భావాలకు, కళ్లతో పలికించిన నటనకుగానూ యావత్ దేశం మొత్తం ఫిదా అయింది. అంతే కాకుండా బాలీవుడ్ మేకర్స్‌తో పాటు స్టార్స్ కూడా ఎన్టీఆర్ నటనకు ఫిదా అయ్యారు. అందులో భాగంగానే ఎన్టీఆర్‌కు 'వార్ 2'లో నటించే క్రేజీ ఆఫర్ దక్కడం తెలిసిందే. 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న ఈ మూవీలో హృతిక్ రోషన్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే.యష్‌రాజ్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. తొలి సారి ఎన్టీఆర్ నటిస్తున్న బాలీవుడ్ మూవీ కావడంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశ నుంచి వార్తల్లో నిలుస్తూనే ఉంది. దీనికి తోడు సమయం వచ్చినప్పుడల్లా యంగ్ టైగర్ ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తూ ఈ ప్రాజెక్ట్‌పై హీరో హృతిక్ రోషన్ హైప్‌ని క్రియేట్ చేస్తున్నారు. 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని ఈ ఏడాది ఆగస్టు 14న అత్యంత భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో తొలి సారి ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారని, ఆ క్యారెక్టర్ హృతిక్‌ని మించి పవర్‌ఫుల్‌గా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటి వరకు దీనికిపై టీమ్ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ఇదే నిజమని అంతా భావిస్తున్నారు. త్వరలోనే ఈమూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేయబోతున్నారు.ఇప్పటికే ప్రాజెక్ట్‌పై అంచనాలు తారా స్థాయికి చేరడంతో సౌత్‌లోనూ ఈ మూవీకి భారీ ఓపెనింగ్స్ దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ తాజాగా బయటికి వచ్చి చక్కర్లు కొడుతోంది. 'అరవింద సమేత' ఓపెనింగ్ సీన్‌లో ఎన్టీఆర్ షర్ట్ లేకుండా నటించి కేకపుట్టించిన విషయం తెలిసిందే. 'వార్ 2'లోనూ ఆ ఫీట్‌ని రిపీట్ చేసి ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పించనున్నాడట. సినిమాలో 10 నుంచి 20 నిమిషాల పాటు ఎన్టీఆర్ షర్ట్ లేకుండా కనిపిస్తాడట. ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్‌లో భారీ ఫైట్ సీక్వెన్స్ ఉంటుందని, ఈ యాక్షన్ సన్నివేశాల్లో ఎన్టీఆర్ షర్ట్ లేకుండా కనిపించి ఫ్యాన్స్‌కి ఐఫీస్ట్ ఇవ్వబోతున్నాడని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తోంది. ఎన్టీఆర్ సిక్స్ ప్యాక్ బాడీతో కనిపించనున్న ఈ యాక్షన్ సీన్ సినిమాకు హైలైట్‌గా నిలవనుందని ఇన్ సైడ్ టాక్.








బాలీవుడ్ లో హీరోయిన్ గా అలియాభట్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో సైతం అవకాశాలొస్తున్నా? మాతృ భాషపై మమకారంతో అక్కడే కొనసాగుతుంది. తెలుగు సినిమాల్లో బిజీ అవ్వడానికి ఇంకా ముందుంది సమయం అంటూ వెయిట్ చేస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం క్షణం తీరిక లేకుండా గడుపుతుంది. అలాగే సొంతంగా ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్ నిర్మాణ సంస్థను స్థాపించి ఆ రంగంలోనూ బిజీగా ఉంది. ఇప్పటికే 'డార్లింగ్స్', 'జిగ్రా' లాంటి చిత్రాలు నిర్మించింది. 'పోచర్' అనే టీవీ సిరిస్ ను నిర్మించి తొలి సక్సెస్ అందుకుంది. క్రైమ్ డ్రామా ప్రేక్షకుల్ని బాగానే ఎంగేజ్ చేసింది. ఈ సిరీస్ ను సూపర్ స్టార్ మహేష్ కూడా ప్రశంసిస్తూ అప్పట్లో సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టడం తెలుగింట కలిసొచ్చింది. 'డార్లింగ్స్' యావరేజ్ గా ఆడగా 'జిగ్రా' ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఆ తర్వాత మళ్లీ సొంత సంస్థలో సినిమా నిర్మాణం చేపట్టలేదు. అయితే తాజాగా అమ్మడు మరోటీవీ సిరీస్ నిర్మించడానికి రెడీ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ తో కలిసి ఈ సిరీస్ నిర్మిస్తుంది. కొత్త ప్రతిభావంతుల్ని ప్రొత్సహిస్తూ చేస్తోన్న సిరీస్ ఇది. కొత్త వాళ్లను మాత్రమే తెరకు పరిచయం చేయాలనే లక్ష్యంతో అలియా భట్ ఈ ప్రాజెక్ట్ టేకప్ చేస్తుంది. దీనికి సంబంధించిన అధికా రిక వివరాలు త్వరలోనే అలియా స్వయంగా ప్రకటించనుందని సమాచారం. ఇండస్ట్రీలో తాను ఎదగడమే కాకుండా ఔత్సాహికుల్ని కూడా తెరపైకి తీసుకురావాలనే అలియా ఆలోచన ఎంతో గొప్పది. అవకాశాల కోసం ఎంతో మంది ప్రతిభావంతులు ఎదురు చూస్తున్నారు. అవకాశాలు అందుకున్న వారంతా ఓ టీటీలో సక్సెస్ అయిన తర్వాత వెండి తెరకు ప్రమోట్ అవుతున్నారు. ఇంకా చెప్పాలంటే? వెండి తెరను మించి బుల్లి తెర ఇప్పుడు ఇండస్ట్రీని ఏల్తుంది అన్నది వాస్తవం.

## పేదలకు మంచి చేయాలన్నది డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానం

### గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెడతాం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్.



కర్నూలు(విజయ సారథి):పేద ప్రజలకు మంచి చేయాలన్నది దివంగత డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన సమాధి వద్ద మంత్రి టి.జి భరత్ నివాళులర్పించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రూ. 2కే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా ఆయన పేరు పొందారన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్ ఇస్మాయిల్‌కు మంచి పేరు ఉందన్నారు. అందుకే ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా నగరంలోని గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు సేవ చేయాలన్న ఆయన ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తి అవ్వాలన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కు, డాక్టర్ ఇస్మాయిల్‌తో ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎవ్వరిని అడిగినా వీరిద్దరినీ రామ్, రహీమ్ అని పిలిచేవారని మంత్రి టి.జి భరత్ చెప్పారు. మంత్రి టి.జి భరత్ వెంట ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## 82 లక్షల రూపాయలతో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులు ప్రారంభం




కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం పెద్దాపురం మండలం పులిమేరు, రాయ భూపాలపట్నం గ్రామాల్లో జలజీవన్ మిషన్ నిధుల్లో భాగంగా సోమవారం సాయంత్రం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ పెద్దాపురం నియోజవర్గం ఇంచార్జ్ మరియు కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి లు ముఖ్యఅతిథి లు గా పాల్గొని ప్రారంభించారు. ముందుగా పులి మీరు గ్రామంలో 40 వేల లీటర్ల కెపాసిటీ గల 33 లక్షలతో నూతనంగా నిర్మించిన మంచినీటి ట్యాంకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్పశిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం నూతనంగా మంచినీటి కొళాయి లను ప్రారంభించారు.అనంతరం రాయ భూపాలపట్నం గ్రామంలో సుమారు 90 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకు ను 48 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ట్యాంకును ఎమ్మెల్యే చినరాజప్ప, తుమ్మల రామస్వామి లు ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ జలజీవన్ మిషన్లో భాగంగా రాష్ట్రానికి కొట్లాది రూపాయలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించడం జరిగిందని అలాగే రాబోయే వేసవికాలంలో నియోజవర్గ పరిధి గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమేరు సర్పంచ్ తుమ్మలసురేఖనానిబాబు కాకినాడ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మన్యం ప్రసన్నకుమార్, సాని పిన్ని సురేష్, కాంట్రాక్టర్ పసుపులేటి సాయిబాబు, పి. పూర్ణ ఫణేంద్రబాబు, ఆర్డబ్ల్యూ ఎస్ డీఈ స్వామి, ఏఈ శ్రీరామ్ రెండు గ్రామాల కూటమి నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి134 వ జయంతి వేడుకలు

శ్రీశైలం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు గారి సూచన మేరకు భారతీయ జనతా పార్టీ శ్రీశైలం మండల అధ్యక్షులు చదువుల శ్రీను గారి ఆధ్వర్యంలో గౌరవనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.శ్రీశైలం మండలంలోని సున్నిపెంట మరియు శ్రీశైలం గ్రామాల్లోని మూడు చోట్ల ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ మహనీయుడు ఈ దేశానికి దశా,దిశా అందించిన విధానాన్ని,కాంగ్రెస్ పార్టీ ఆయనకు చేసిన అవమానాన్ని మరియు భారతీయ జనతా పార్టీ ఆయన చేసిన విశేషం కృషికి గుర్తింపుగా చేస్తున్నటువంటి ఎన్నో కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించడం జరిగింది.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రజా పరిపాలన కొనసాగుతున్నదిని చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం, ఈ దేశంలో ఒకే రాజ్యాంగం ఉండాలని ఉద్దేశంతో ఆర్టికల్ 370 రద్దు,అంబేద్కర్ గారి జీవితంతో ముడిపడిన 5 స్థలాలను పంచ క్షేత్రాలుగా అభివృద్ధి పరచడ౦,నవ ంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం, మొ ట్టమొ దటిసారిగా పార్లమెంటులో అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పెట్టడం, ఆయన125వ జన్మదినం సంద౯ర్భంగా 10 రూపాయల మరియు 125 రూపాయల నాణ్యాల ను ముద్రించటం, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించుట కొరకు భీమ్ ఃఃఊఎఓయాప్ రూపొందించడం ,న్యూఢిల్లీలో ఆయన పేరు మీద సామాజిక సమానత్వం కొరకు అంతర్జాతీయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, చారిత్రాత్మక నిర్ణయాలను అంబేద్కర్ గారి ఆశయా లకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలియ జేశాం౼

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సి.బెళగల్ (విజయ సారథి):మండలంలోని పలుచోట్ల నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి, మొదటిగా సి.బెళగల్ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు శశిధర్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో కమిటీ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలకల్ గ్రామంలో టిడిపి నాయకులు



అమర్ ఆధ్వర్యంలో పోలకల్ బస్టాండ్ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం పలుకుదొడ్డి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని మండల ఎమ్మార్వో పురుషోత్తముడు, బెలగల్ ఎస్సై తిమ్మారెడ్డి, ఎంపీడీవో రాణెమ్మ, తదితర మండల స్థాయి అధికారులు నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు భీమన్న, నాగరాజు, పలుకు దొడ్డి నుండి వెంకటేశు, బజ్జన్న, భక్తరాజు, కోలంట్ల రవి, చెన్నప్ప, మిద్ద దేవదానం, తదితర గ్రామ నాయకులు కలిసి నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం సిబెళగల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో యువత మొత్తం బైకులతో ర్యాలీ నిర్వహించి, డీజే లతో అంబేద్కర్ పాటలకు చిందులేస్తూ, ఊరేగింపుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పాలాభి షేకం చేసి, పూలమాలలు వేసి, కేకును కట్ చేసి అనంతరం విగ్రహం ముందు యువత పాటలకు చిందులేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఊరేగింపు ర్యాలీలో భీమన్న, పేమెరా నాగరాజు, మెకానిక్ ప్రకాష్, సంధ్య పోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత కోడుమూరు బిజెపి కన్వీనర్ ప్రేమ్ కుమార్ బెలగల్ మండలంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం..

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



కర్నూలు(విజయ సారథి):ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లోని మౌర్య ఇన్‌లో కాన్ఫిడెరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రెప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ (కోవె), ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టిక్ పేరుతో చిరుధాన్యాలతో కేక్స్ , బిస్కట్స్ తయారీ పై జరిగిన మూడు నెలల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మిల్లెట్స్ తో తయారుచేసిన కేక్, పీజా, ఇతర వంటకాలను పరిశీలించారు. అనంతరం శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మహిళలకు సొంతంగా ఆదాయం సంపాదించేందుకు మిల్లెట్స్‌తో వంటకాలు తయారుచేసేందుకు శిక్షణ ఇచ్చిన నిర్వాహకులకు అభినందనలు తెలుపుతున్నట్లు మంత్రి చెప్పారు. మహిళలు సొంతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఏదైనా ప్రాజెక్టు తయారుచేసుకొని ముందుకొస్తే తమ ప్రభుత్వం తరుపున, తమ టిజివి సంస్థల తరుపున ప్రోత్సాహం అందిస్తామన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ల్యాండ్ అందుబాటులో ఉందని.. డిపిఆర్ తయారుచేసి ఇస్తే ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ల్యాండ్ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు నగరంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ బీడీలు తయారుచేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారన్నారు. మిల్లెట్స్ వంటకాలను తయారుచేస్తూ సంపాదించేలా స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించడం అభిన ందనీయ ౼మన్నారు. అనంతరం మిల్లెట్స్ వంటకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియ౼న్ కాన్సులేట్ జనరల్ శిలాయ్ జాకీ, కోవె నేషనల్ డైరెక్టర్ సుమన్ కుమార్, కోవే ఇండియా నేషనల్ సెక్రటరీ అపర్ణ, జాయింట్ సెక్రెటరి రాధిక చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కర్నూలు అధ్యక్షుడు విజయ౼ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు మంచి చేయాలన్నది డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానం

### :గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెడతాం.:రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్.

కర్నూలు(విజయ సారథి):పేద ప్రజలకు మంచి చేయాలన్నది దివంగత డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన సమాధి వద్ద మంత్రి టి.జి భరత్ నివాళులర్పించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రూ.2కే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా ఆయన పేరు పొందారన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్ ఇస్మాయిల్‌కు మంచి పేరు ఉందన్నారు. అందుకే ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా నగరంలోని గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు సేవ చేయాలన్న ఆయన ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తి అవ్వాలన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కు, డాక్టర్ ఇస్మాయిల్‌తో ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎవ్వరిని అడిగినా వీరిద్దరినీ రామ్, రహీమ్ అని పిలిచేవారని మంత్రి టి.జి భరత్ చెప్పారు. మంత్రి టి.జి భరత్ వెంట ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



## మంత్రాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండల కేంద్రంలో భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం మండల కేంద్రంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య, హానుమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైస్సార్పీపీ మండల ఉపాధ్యక్షులు తెల్లబండ్ల భీమయ్య, గోరుకల్లు కృష్ణ స్వామి, టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మన్న హాజరయ్యారు. ముందుగా నాయకులు అందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇవాళ అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు భీమిరెడ్డి అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక వర్గం కోసం కాదని అందరి కోసం వర్తిస్తుందని టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడినప్పుడు అంబేద్కర్ ఆశయం సిద్ధిస్తుందని జనసేన ఇన్చార్జి లక్ష్మన్న అన్నారు.అనంతరం జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు జి. భీమారెడ్డి కి, తెల్లబండ్ల భీమయ్య కి, కృష్ణ స్వామి కి , ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డికి, ఇంచార్జ్ లక్ష్మన్నకి శాలువ కప్పి సన్మానించారు. అంతకు ముందు రాఘవేంద్ర సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నియోజకవర్గం నాయకులందరూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యుడు మల్లికార్జున, శివకుమార్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, నాయకులు జక్కయ్య, వీరేష్ తదితరులు ఉన్నారు.

## ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్ లోఅంబేద్కర్ ఘనంగా అంబేద్కర్ జయంతి



కాకినాడ(విజయ సారధి):అణగారిన వర్గానికి అంబేద్కర్ జీవనజ్యోతి భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి, కుల వ్యవస్థ ఉన్నది, కులం ఉపరితల అంశం కాదు, పునాది అంశం ఈ దేశంలో వర్గ పోరాటం విజయవంతమే.కుల నిర్మూలన కోసం పెట్టుబడిదారీ విధానానికి బ్రాహ్మనీయం హిందుత్వ పాసిజానికి వ్యతిరేక సంకల్పంతో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించామని కోసిరెడ్డి గణేశ్వరరావు అన్నారు సిపిఐ ఎం ఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూబ్రాహ్మణీయ హిందూత్వానికి ప్రతికైన బిజెపి ప్రభుత్వం తరుపున ప్రధాని మోడీ ఏప్రిల్ 14 వ తేదీ సోమవా౦౼అంబేద్క ర్జయంతిని జరపవలసిందిగా ఇచ్చిన ప్రకటనలో బూటకత్వాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు.దళిత ఆదివాసి ప్రజల రాజ్యాంగ హక్కులను బహిరంగంగా ఉల్లంఘిస్తూ అనేక చట్టాలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చేందుకు విఫల యత్నంచేస్తుంది అని అన్నారు, రిజర్వేషన్లు నిలిపివేయాలని వివిధ మార్గాలలో అర్హులకు రిజర్వేషన్లు అందకుండా చేస్తుంది, గోరక్షణ పేరుతో హత్యలు దళిత ఆదివాసి ప్రజల ఆచార సాంప్రదాయాలపై దాడులు చేస్తున్నారని అన్నారు. నూతన ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని నిర్మించడం కోసం అంబేద్కర్ను తన చట్టంలో బంధించేందుకు, హిందుత్వ సంస్థలు చేస్తున్న యత్నాలను వ్యతిరేకించాలని,కులనిర్మూలనకే ...పరిమితం కాకుండా పెట్టుబడిదారీ భూస్వామ్య సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు దళిత నాయకురాలుగండేటి నాగమణి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనంద్ పాల్, కందుల క్రాంతికుమార్.గుమ్మడి పాదాలమ్మ. కోనాపు సాయి, పందిరి ధర్మరాజుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ దామోదర సంజీవయ్య సేవ సమితి పేర్కొన్నారు

ఈరోజు బొమ్మల సత్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ దామోదర సంజీవయ్య సేవా సమితి తరపున ఈరోజు మా యొక్క సంఘం తరపున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అలాగే మా యొక్క సంఘం మరియు ఇక్కడికి వచ్చినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం తరపున ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినటువంటి సేవాసమితి సేవాసమితి ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ట్రెజరర్ ఈ మల్లికార్జున రావు మరియు జిల్లా ఉపాధ్యక్షులు గొట్టేముక్కల రాజు గొట్టేముక్కుల సుబ్బయ్య మరియు సిటీ అధ్యక్షులు గోట్టేముక్కుల దేవి ప్రియ మరియు ఎం శరత్ కుమార్ డిస్టిక్ ఈసీ మెంబర్ సిటీ కన్వీనర్ ఈ నాగమణి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినటువంటి అందరికీ అభినందనలు తెలియజేయ చేయడమైనది

## విశ్వ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్:సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష



కర్నూలు(విజయ సారథి):ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి కార్యక్రమానికి హాజరై ఆయన సేవలను కొనియాడారు. జిలాని భాష మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి భారత రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన న్యాయవాద, ఆర్థిక, రాజకీయ సంఘ సంస్కర్తగా అంటరానితనం నిర్మూలనకు పాటు పడ్డారని మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని జిలాని భాష గారు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల తలరాతలు మార్చిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని సామాజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. ముందుగా స్థానిక పాత బస్టాండు నందలి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, ఓబిసి జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి జిల్లా చైర్మన్ ఎజాజ్ అహ్మద్, డాక్టర్ సుభాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి, ఖాద్రి పాషా, రియాజుద్దీన్, షేక్ మాలిక్, సయ్యద్ నవీద్, ఎన్ సుంకన్న, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, సౌల్ రాజు, బి సుబ్రహ్మణ్యం, ఆర్ ప్రతాప్, రాజేంద్రప్రసాద్, కే రవి కుమార్, రంగస్వామి, నాగన్న, సుంకన్న మొదలగువారు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

.కర్నూలు(విజయ సారథి): డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు సూచించారు.సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈరోజు భారతదేశమంతా అలాగే ప్రపంచవ్యాప్తంగా కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. 1891లో అంటే దాదాపు 133 ఏళ్ల కిందట ఏప్రిల్ 14 వ తేదీన సుబేదార్ రాంజీ సక్వాల్ మరియు బీమ్ భాయ్ దంపతులకు 14వ సంతానంగా జన్మించడం జరిగిందన్నారు.ఆ కాలంలో అస్పృశ్యత, అంటరానితనం ఎక్కువగా ఉండేదన్నారు. అంబేద్కర్ స్కూల్ లో చదివే రోజుల్లోనే సామాజిక వివక్ష ను ఎదుర్కొన్నారన్నారు.అంబేద్కర్ జీవితంలో చిన్నతనంలో ఉన్న కష్టాలు అధిగమిస్తూ, విద్యను అభ్యసించే సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వల్ల ప్రశ్నించే దృక్పథాన్ని అలవాటు చేసుకున్నారన్నారు.ఆయన బరోడా మహారాజు ఉపకార వేతనంతో డిగ్రీను పూర్తి చేశారన్నారు.ఆయనకు ఆ సంస్థానంలో అక్కడే జాబ్ వచ్చిందని, కానీ ఆ జాబ్ ను వదిలేసి ఇంకా బాగా చదవాలని, మహారాజు సహకారంతోనే ఆయన పై చదువులకు వెళ్లడం జరిగిందన్నారు.లా, పీహెచ్డీ కంప్లీట్ చేశారన్నారు. 1915-16 లో అంటరానితనం ఉన్న పరిస్థితుల్లో లండన్ కొలంబియా విశ్వవిద్యాలయంకు వెళ్లి విదేశాల్లో చదివి మరల తిరిగి వచ్చి సమాజంలో ఉన్న అస్పృశ్యత, అంటరానితనం లను రూపుమాపాలని, అందరూ సమానంగా ఉండాలి అనే నినాదంతో పోరాటం మొదలుపెట్టారన్నారు.చదువు, న్యాయవాద వృత్తి,రాజకీయాలు ఈ మూడింటి లోనూ ఆయన అగ్రగామిగా ఉన్నారన్నారు. భారతదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా పని చేయడం జరిగిందన్నారు. ప్రతి మతానికి ఒక పవిత్ర గ్రంథం ఉ ంటుందనీ, భారతీయులందరికీ కూడా పవిత్రమైన గ్రంథం ఏంటంటే అది భారత రాజ్యాంగం అన్నారు.భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ గ కష్టపడి మనందరికీ అందించడం జరిగిందన్నారు. ఇన్ని సంవత్సరాలు తర్వాత కూడా రాజ్యాంగంపై దేశమంతా కట్టుబడి ఉందంటే ఆయన ఎంత విజనరీ గా రాశారో అర్థమవుతుందన్నారు. ఈరోజు అనుభవిస్తున్న సమాన అవకాశాలు ఆయన రాజ్యాంగంలో పొందుపరచడం వల్లే సాధ్యమయ్యాయన్నారు.. విద్యార్థి దశ నుంచి చివరి దశ వరకు ప్రతి మనిషికి ఒక ఆదర్శంగా ఆయన జీవితం ఉంటుందన్నారు.అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని తాను కూడా ఇక్కడ కాల్వబుగ్గ స్కూల్ లో చదువుకొని ఈ స్థాయికి వచ్చానన్నారు.. అంబేద్కర్ ను ఆదర్శంగా పెట్టుకుని మీరందరూ కూడా ఉన్నత స్థాయికి వెళ్ళాలనీ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయాలకు పునరంకితం కావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమతులకు 7 కోట్ల రూపాయలను, అదే విధంగా బీసీ సంక్షేమ వసతి గృహాల మరమతులకు కోటిన్నర రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు..ఈ ఈ నెల చివరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ అంటేనే మనకు గుర్తుకు వచ్చేది మన భారత రాజ్యాంగం అన్నారు.ఈ రాజ్యాంగాన్ని



రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో రచించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఉన్న ఎన్నో సమస్యల పైన పోరాడిన మహనీయుడు, బాల్య వివాహాలను నియంత్రించడానికి పోరాడిన గొప్ప నాయకుడని తెలిపారు.. అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్య తత్వవేత్త, న్యాయ స్వేచ్ఛ, సమానత్వం, సమాజంలో అన్ని రంగాల్లో అందరికీ అందించాలని తపించిన గొప్ప మానవ మూర్తి అని ఆయన కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామాగ్రిని కలెక్టర్ గారు సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహానికి అందజేశారు.తొలుత హాస్టల్ విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హాస్టల్లోని పూర్వపు విద్యార్థులు వారి యొక్క అనుభవాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఇద్దరు పూర్వపు విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. అదే విధంగా పూర్వ విద్యార్థి అయిన అనంతపురం రూరల్ సీఐ గారిని కలెక్టర్ సన్మానించారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగ లక్ష్మి దేవి, వెల్దుర్తి జడ్పిటిసి సుంకన్న, వివిధ కుల సంఘాల నాయకులు,హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించిన అరుణోదయ

శ్రీకాకుళం(విజయ సారథి):ఆముదాలవలస పట్టణంలో స్థానిక ధర్మారావు కోటర్స్ నందు అరుణోదయ స్వచ్ఛంద సేవా సంస్థ ,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా, ఆదిలీల ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు అరుణ్ కుమార్. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కే బాలలక్ష్మి రిటైర్డ్ చీఫ్ హెల్త్ ఆఫీసర్,గాంటా బోర్నో రిటైర్డ్ ఎఫ్ సి ఐ గ్రేడ్ 2 ఆఫీసర్,హాజరయ్యారు . బాలలక్ష్మి గారు మాట్లాడటం సందర్భంగా అంబేద్కర్ గారి యొక్క జననం వారి యొక్క చరిత్ర భావితరాల వారికి తెలియజేయబడేటట్టుగా ప్రతి ఒక్కరు కూడా తెలుసుకొని చదువుకొని రాబోయే తరాల యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని పిలుపునిచ్చారు వారు మన భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయుటలో చివరికి వారి ప్రాణాలను సహితము అనగా పెట్టారని ప్రపంచ దేశాలకి భారత దేశపు స్ఫూర్తిని రాజ్యాంగం



ద్వారా తెలియజేశారని ఏప్రిల్ 1891 14వ తారీకు ఆయన జనన దినం సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటున్నారని .అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగ హక్కులను కాపాడుతూ ప్రతి ఒక్క గ్రామస్థాయి నుండి పల్లెలలో ఉన్న ప్రజలకి మానవ హక్కులను అవగాహన కల్పించుటయే మా జాతీయ అధ్యక్షుడైన చెన్నుపాటి శ్రీకాంత్ హెచ్ఆర్సీఐ జాతీయ అధ్యక్షులు యొక్క పిలుపుమేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని అరుణ్ కుమార్ సౌత్ ఇండియా ఎడిషనల్ ప్రధాన కార్యదర్శి హెచ్ఆర్సీఐ అరుణోదయ అధ్యక్షుడు సహాయ కార్యదర్శి అప్పలరాజు గారు స్థానిక దళిత మహిళలు టైలరింగ్ శిక్షణా కేంద్ర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

నంద్యాల(విజయ సారథి):భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు, దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్ గా ఉ ంటూ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొ ందిం చడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ గా తాను ఎంపికైన తర్వాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసిందన్నారు. సదరు రాజ్యాంగంలో దేశ అభివృద్ధి, సంక్షేమానికి అణుగుణంగా ఎప్పటికపుడు సవరణలు చేసుకోవడం జరుగుతుందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, రచయితతో పాటు వారు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావని వారి మేధస్సుకు మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత భావితరాలు కూడా వారు అందించిన సంక్షేమ ఫలాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న అంటరానితం, కుల వివక్షతను చదువుతో అధిగమించారని, అందుకు విద్యార్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంత ప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలని... సరైన విద్య ఉంటే ఎంతటి అవరోధమైనా ఎదుర్కొని నిలబడి ఉన్నత స్థాయిలో నిలబడి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో పాటు మరికొంత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో వచ్చే ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను వసతి గృహాల్లోనే నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తదనుగుణంగా వారి ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఎకనమిక్స్ లాంటి కష్టమైన సబ్జెక్టులో పిహెచ్డి పొందిన మొట్టమొదట వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు.జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గృహంలో చేర్చడం జరిగిందని అందుకు వసతి గృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు కూడా కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సబ్జెక్ట్ పై పట్టు వచ్చే అవకాశం ఉ ంటుందన్నారు. ఫోన్స్, టాబ్స్ మాయలో పడి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయాల్లో మహనీయులు వ్రాసిన పుస్తకాలను పఠనం చేయాలన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ముఖ్యంగా ఆత్మరక్షణ కొరకు కరాటే, స్విమ్మింగ్ తదితర ఆటల్లో కూడా రాణించాలన్నారు. ఎక్కువ శాతం గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ గారు ముఖ్యంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంశాలను తెలుపడం జరిగిందని ఆ పదాలను మన జీవితంలో అన్వయ ించుకోవాలన్నారు. జిల్లాలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయడానికి పట్టణంలో చాలా స్థలాలను పరిశీలించడం జరిగిందని చివరికి అందరీ సమ్మతితో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత సంఘాల నాయకులు బాలస్వామి, బాల నాయక్, జీవన్ రాజ్, డివిఎంసి/సఫాయి కర్మచారి ఛైర్మన్ చెన్నమ్మ సభ్యులు మహేశ్వరి, లక్ష్మి, శ్రీరాములు, దామోదర నాగశేషు, లక్ష్మన్న, జాషువ, దేవదానం, భూషణ్, బెనర్జీ, విద్యార్థిని పూజిత డా.బి.ఆర్.అంబేద్కర్ దేశ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు చింతామణి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ జమీ వుల్లా, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు, కౌన్సిలర్ అనూష తదిత రులు పా ల్గొన్నా రు.కా ర్యక్రవ ంలో భాగంగా డా.బి.ఆ ర్.అంబేద్కర్ నేపథ్యంతో రూపొ ందించిన జానపద, ఫోక్ డాన్స్ విద్యార్థినిలు ఇచిన నృత్య ప్రదర్శనలు చూప రులను ఆకట్టు కున్నాయి. అనంతరం ఇటీవలి వెలువడిన ఇంటర్మీడియట్, వొకే షనల్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకాలను ప్రధానం చేశారు.



## విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం కింద రుణాలు మరియు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

### విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మక చర్యలు తీసుకుంటోంది

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




అనంతపురం(విజయ సారథి):విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం కింద రుణాలు మరియు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డి.పి.ఆర్.సి. సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల స్వయం ఉపాధి పథకం రుణాలు మరియు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా జిల్లాలోని 12 మంది విభిన్న ప్రతిభావంతులకు- ఎన్డిఎఫ్డిసి కింద 27 లక్షల 55 వేల రూపాయల రుణాలను పంపిణీ చేశామన్నారు. అలాగే డిగ్రీ మరియు ఇతర వృత్తివిద్య కోర్సులు అభ్యసిస్తున్న 25 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు రూ.9.50 లక్షల విలువ చేసే ల్యాప్ ట్యాప్ లను, నలుగురు బదిరులకు 58 వేల విలువైన టచ్ ఫోన్ లను, 5 మంది విభిన్న ప్రతిభావంతులకు 56 వేల రూపాయలు విలువ చేసే వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రుణాలను, ల్యాప్ ట్యాప్ లను, టచ్ ఫోన్లను, వీల్ చైర్ లను లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు.×- ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష ప్రాధాన్యతనిస్తూ స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని నింపేలా నూతన కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో సమాన హక్కులు పొందేలా అన్ని అవసరమైన వనరులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.- ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం రుణాలు మరియు ఉ పకరణాలను అన్ని రకాలుగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు మొత్తం 40 లక్షల రూపాయల విలువైన రుణాలు మరియు ఉపకరణాలను పంపిణీ చేయడం జరిగింది. ఇందులోభాగంగా జిల్లాలోని 12 మంది విభిన్న ప్రతిభావంతుల ఎన్డిఎఫ్డిసి కింద 27 లక్షల 55 వేల రూపాయల రుణాలకు సంబంధించిన మెగా చెక్ ను దివ్యాంగులకు జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి బి.వినోద్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తిరుపతి ఆకాష్ నీట్ కోచింగ్ సెంటర్ లో అవినీతి బాగోతం

తిరుపతి(విజయ సారథి):తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు న్యూ బాలాజీ కాలనీ నందుగల ఆకాష్ నీట్ కోచింగ్ సెంటర్ లో గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఆకాష్ నీట్ కోచింగ్ సెంటర్ లో వెంకటగిరి కి చెందిన సుమతి నీట్ కోచింగ్ కోసం 55 వేలు కట్టి అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. కానీ ఆకాశ నీట్ కోచింగ్ సెంటర్ నందు డబ్బుకు తగ్గ నాణ్యమైన విద్య లేదని తొమ్మిది రోజులు మాత్రమే అటెండెన్స్ అయిన సుమతి తర్వాత ఇక్కడ ప్రొఫెసర్ల ప్రవర్తన స్టూడెంట్స్ పట్ల చాలా బాధ్యత రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని ఉద్దేశంతో స్టూడెంట్ కోచింగ్ సెంటర్ నుంచి మానేసి వెళ్లిపోవడం జరిగింది. ఆకాష్ నీట్ సెంటర్ తిరుపతి వారు ఫీజులు మొత్తం మొదట్లోనే కట్టించుకొని మాకు ఇక చదువు బాగాలేదని చెప్పినా వారు మేము కట్టిన డబ్బులను వాపసు ఇవ్వలేదు. పలుమార్లు ఈ విషయమై



కోచింగ్ సెంటర్ దగ్గరికి వెళ్లి అడిగినా కూడా వారు చాలా నిర్లక్ష్యంగా ఏం చేసుకుంటారు చేసుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి పేద విద్యార్థి సుమతి కట్టిన 55 వేల రూపాయలు వెనక్కి ఇచ్చే విధంగా చేయాలని లేని పక్షంలో ఆకాశ నీటి కోచింగ్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలనీ సుమతి వారి బంధువులు తెలియజేయడం జరిగినది.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com